ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 01, అక్టోబర్ 2024 16 పేజీలు





## ధాన్యం సేకరణ ప్రక్రియను సమగ్ర ప్రణాళికతో చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

9వ పేజీలో...



## పాఠశాలల్లో విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలి

మెరుగైన విద్యను అందిస్తూ, విద్యార్థుల ఎదుగుదలను పర్యవేక్షించాలి

మధ్యాహ్నభోజన నాణ్యత పెంచుతూ విద్యార్థులలో సమానత్వం సాధించాలి

ప్రతిరోజు పిల్లలంతా కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి

విద్యార్థుల ప్రమాణాలను క్రమక్రమంగా మెరుగుపర్చాలి

పాఠశాల విద్య,అభివృద్ధి, పదవీ విరమణ ఉద్యోగులకు సన్మానం

కలెక్టరేట్‌లో మౌలిక వసతులపై జిల్లా అధికారులతో చర్చించి పలు సూచనలు చేసిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమా వే శ మం దిరంలో జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్, పాఠశాల విద్య, అభివృద్ధి, పదవి విరమణ ఉద్యోగులకు సన్మానం,కలెక్టరేట్‌లో మౌళిక వసతులపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో

2వ పేజీలో...



## టన్ను పామాయిల్.. @17 వేలు

కేంద్ర బిసిడి సవరింపులతో రైతుకి పండుగ

దిగుమతి సుంకాన్ని గణనీయంగా పెంచిన మోడి సర్కార్

నల్ల సముద్రం మీద రవాణాకు గ్రీన్ సిగ్నల్

దీంతో దిగివచ్చిన సన్‌ఫ్లవర్ ఆయిల్

దేశీయ వంటనూనెలపై అంతర్జాతీయ ప్రభావం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

టన్ను ముడిపామాయిల్ (ఎఫ్ఎఫ్‌బి) ధర యాభైరూపాయలు తక్కువ రూ.17వేలకు ఎగబాకింది. ఈ విషయాన్ని సోమవారం రాత్రి సంబంధిత అధికారి ఒకరు ప్రభాతవార్త అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఇది గడచిన సెప్టెంబర్ నెలకు సంబంధించింది. మొదట ఈ మాసంలో గరిష్ఠంగా రూ.16వేలు దాటుతుందని..అక్టోబర్ కల్లా ఇది రూ.17వేలకు చేరుకుంటుందని అందరూ భావించారు. కానీ అలా కాకుండా ఒక నెల ముందుగానే ఆయిల్‌పాం రైతు కుటుంబాల్లో దసరా పండగొచ్చింది. ఒకేసారి ఇంతటి పెరుగుదలకు దేశీయ పాలనాపరమైన అంశాలకు తోడు అంతర్జాతీయ విపణిలో వంటనూనెల ఎగుమతుల్లోని అనేక మార్పులు కారణమనేది ఇప్పటికే అందరికీ తెలిసిందే. ప్రధానంగా పామాయిల్‌తో పాటు సన్‌ఫ్లవర్,సోయా ఎడిబిల్ ఆయిల్స్ ప్రపంచ వ్యాప్త వినియోగంలో ఉన్నాయి. ఐతే పోయిన నెల సెప్టెంబర్-13 వతేదీన నరేంద్రమోది ప్రభుత్వం తీసుకున్న రెండు ప్రధాన నిర్ణయాలతో



8లో..

## దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్



## గంజాయి రవాణాపై ఉక్కుపాదం

8వ పేజీలో...



## రైటర్లే.. రిజిస్ట్రార్‌లు

మ్యారేజీ టూ ల్యాండ్

ఏ సర్టిఫికెట్ కావాలన్నా వీళ్లను కలవాల్సిందే...

వీరు చెప్తేనే అధికారి సంతకం పెడతారు...

అవినీతి అక్రమాలకు అడ్డాగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

3లో..

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త: అసలు బాస్ ఉన్నా లేకపోయినా... ఆయనతో అసలు సంబంధమే లేదు... అంతా మేం చూసుకుంటాం... ఫోన్‌లో సార్‌తో మాట్లాడి మీ పని అయ్యేలా చేస్తాం... మమ్మల్ని నమ్మండి అంటూ కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ వద్ద ఉన్న రైటర్లు... జిరాక్సు సెంటర్ల వారు చెప్తున్న ముచ్చట

# టన్ను పామాయిల్ ధర రూ.17వేలు

(మొదటి పేజీ తరువాయి..)

ఉత్పత్తిదారులకు మేలు జరిగింది. బేసిక్‌కస్టమ్ డ్యూటీ(బిసిడి) ని క్రూడ్‌పామాయిల్,సోయా,సన్‌ఫ్లవర్ ఆయిల్స్ మీద సున్న నుంచి 20శాతం విధిస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అదేవిధంగా రిఫైన్డ్ ఆయిల్స్ మీద ఇంపోర్ట్ డ్యూటీని కూడా 12.5శాతం నుంచి ఒకేసారి 32.5శాతానికి.., క్రూడ్‌మీద ఇంపోర్ట్‌డ్యూటీని 5.5శాతం నుంచి 27.5శాతానికి పెంచారు. బిసిడి మీద ఇందులో 5శాతం అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలెప్‌మెంట్ ఫండ్, మరో 10శాతం సోషల్‌వెల్ఫేర్‌సర్‌చార్జి మిళితమై ఉన్నది. రిఫైన్డ్ ఆయిల్స్ విషయంలో 10శాతం సర్‌చార్జి (బిసిడిపై) ఉండగా ఇక్కడ కూడా 13.75శాతం నుంచి 35.75శాతానికి దిగుమతి సుంకం పెరిగింది. 13.10.2021 తేదీ తరువాత మళ్ళీ ఈ పరిస్థితి రావడం ఇదే ప్రథమం. యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ వెజిటబుల్ ఆయిల్ వారి ఇండెక్స్ ప్రకారం ఆగస్టు-2020 నాటికి 98.7 పాయింట్లు, మార్చి-2022 నాటికి 251.8 (ఉక్రెయిన్ యుద్ధానికి ముందు), అలానే ఆగస్టు-2024 నాటికి అది 136 పాయింట్లకు నమోదయినట్లు తెలుస్తున్నది. ఈసందర్భంగా కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్నాటక, తెలంగాణా రాష్ట్రాల్లో సోయా కనీస మద్దతు ధరని క్వింటాల్‌కి రూ.4982గా ప్రకటించడం విశేషం. 2023-2024 ఆయిలియర్‌లో నవంబర్-ఆగష్టు మాసాల మధ్యన క్రూడ్-రిఫైన్డ్ కలిపి 134.71లక్షల టన్నుల దిగుమతులుండగా ఇందులో గరిష్టంగా పామాయిల్ 76.43లక్షల టన్నులుగా ఉన్నదని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసిసొయేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. దేశీయ పామాయిల్ ఉత్పత్తులకు ఇంతిలా గిట్టుబాటు ధరలు దక్కడానికి సన్‌ఫ్లవర్ దిగుమతులు సరళతరమవడం కూడా ఓ కారణమంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధం తరువాత నల్లసముద్రం గ్రెయిన్ ఇనిషియేటివ్ అగ్రిమెంట్‌ద్వారా సురక్షిత నావిగేషన్ అవకాశం ఏర్పడి, ఉక్రెయిన్ లోని నాల్గు ప్రధాన రేవులనుంచి సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులకు సావకాశం చిక్కిందని చెబుతున్నారు. దీనివల్ల టన్ను సన్‌ఫ్లవరాయిల్ 2155 యుఎస్ డాలర్లుండగా, ప్రస్తుతం పై కారణాల వల్ల అది 1036 డాలర్లకు పడిపోయింది. ఇలా అనేక దేశీయ అంతర్జాతీయ మార్కెట్ సర్దుబాట్ల వల్ల మన పామాయిల్ కి మంచిరోజులొచ్చిపడటం ముదావహం.

# పాఠశాలల్లో విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)

అమలవుతున్న బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం నాణ్యతను జిల్లా అధికారులు ప్రతి వారం పరిశీలించిన దానిపై ఫీడ్ బ్యాక్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి వాతావరణ కల్పించడం ముఖ్యమని, ఇందులోభాగంగా పాఠశాలలో మౌళిక వసతులు కల్పించడంతో పాటు విద్యాబోధనలో మార్పు, విద్యార్థుల ఎదుగుదల పర్యవేక్షణ కీలకమని అన్నారు. పిల్లల ఎదుగుదల సరిగ్గా ఉంటే పాఠ్యాంశాలు బాగా అర్థమవుతాయని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంపై జిల్లాలో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రతి బుధవారం జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్నామని దానికి సంబంధించిన సరైన ఫీడ్ బ్యాక్ అందించాలన్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఎదుగుదలను పరిశీలించాలని, వయస్సుకు తగిన బరువు, ఎత్తులేని విద్యార్థులను గుర్తించాలన్నారు. పాఠశాలలో భోజన నాణ్యతను మెరుగుపరిచేందుకు ముందుగా పాఠశాలకు సరఫరా అవుతున్న బియ్యం నాణ్యతను పరిశీలించాలన్నారు. పాఠశాలలకు నాణ్యమైన రైస్ డెలివరీ అయ్యేలా ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద చర్యలు తీసుకోవాలని, నాణమైన రైస్ అయితేనే పాఠశాల వద్ద డెలివరి తీసుకోవాలని అన్నారు. పాఠశాల భోజనంలో కరివేపాకు వేయడం వల్ల అనీమియా దూరం చేయవచ్చని, పిల్లలు కరివేపాకు తినేలా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు టిఫిన్ బాక్స్ తీసుకుని రావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థుల మధ్య సమానత్వం తీసుకుని వచ్చేందుకు పిల్లలంతా కలిసి మధ్యాహ్నం భోజనం చేసేలా పాఠశాలలో చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజన నాణ్యత పెంచుతూ విద్యార్థులలో సమానత్వం సాధించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ఉన్న చెడ్డ పేరు తొలగింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల్లో మరింత విశ్వాసం కల్పించాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడమే కాకుండా అది పిల్లలకు అర్థమయ్యేలా చూడాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థుల లెర్నింగ్ స్థాయిపై బేస్ లెవెల్ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల లెర్నింగ్ స్థాయి అధ్యయనంపై ఎటువంటి తప్పులు జరగవద్దని, తక్కువ ఉంటే తక్కువగానే నమోదు చేయాలని కలెక్టర్ అన్నారు. ఒకేసారి విద్యార్థుల లెర్నింగ్ స్థాయి పెరగదని, క్రమక్రమంగా విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ విద్య ప్రమాణాలు ఉన్న విద్యార్థుల ప్రమాణాలు పెంచేందుకు ప్రణాళికబద్ధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహపూర్వకంగా ఉంటూ వారిని వివిధ అంశాలలో ప్రోత్సహిస్తూ మంచి గైడెన్స్ అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు డిఎంఎఫ్‌టి నుంచి టాయిలెట్స్ నిర్వహణకు పాఠశాల శుభ్రం చేసేందుకు ఒకరిని నియమించేందుకు ప్రత్యేకంగా నిధులు కేటాయించామని, వీరి నియామకం జరిగింది లేనిది, వీరి పనితీరును జిల్లా అధికారులు గమనించాలన్నారు. టాయిలెట్ల స్థితిగతుల వివరాలు అందజేయాలన్నారు. పిల్లలందరికి చేతులు కడుక్కునే అలవాటు అలవర్చాలని అన్నారు. భోజనం చేసిన తరువాత వ్యర్థాలు క్రమ పద్ధతిలో తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎరువు తయారీకి చర్యలు తీసుకోవాలని, ప్రతి జిల్లా అధికారి ఒక ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని న్యూట్రీ గార్డెన్ ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించి ప్రణాళిక రూపొందించాలన్నారు.

### రిటైర్ అయిన ఉద్యోగిని సన్మానించిన కలెక్టర్

సోమవారం పదవీ విరమణ పొందిన పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్,వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, డి.మధుసూదన్‌నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం.రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పసిడి పతకాల జోరులో రెజోనెన్స్ విద్యార్థుల ప్రభంజనం

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: ఖమ్మం పట్టణంలో ఈనెల 28వ తేదిన సౌత్‌జోన్, రూరల్, మరియు చింతకాని మండల స్థాయిలో జరిగిన కబడ్డీ, వాలిబాల్ టోర్నమెంట్స్ నిర్వహించటం జరిగింది. ఈ స్కూల్ గేమ్స్‌లో భాగంగా మా పాఠశాల నుంచి విద్యార్థులు కబడ్డి, వాలిబాల్ ఆటలో పాల్గొని విజయకేతనం ఎగురవేశారు. అండర్ 14 కబడ్డీలో విభాగంనందు ఐ.పవన్‌కుమార్, వాలిబాల్ విభాగం నుంచి ఏ.సూర్యసుహాస్ బంగారు పథకం సాధించారు. అదే విధంగా అండర్ 17వాలిబాల్ విభాగంనుంచి సిహెచ్.వర్షిత్‌కుమార్ బంగారు పథకం సాధించి అంతర్ జిల్లా స్థాయి ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల డైరెక్టర్ నాగేంద్రకుమార్, నీలిమ గార్లు మాట్లాడుతూ పథకాలు సాధించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ చదువుతో పాటు విద్యార్థులకు ఆటలో శిక్షణ ఇస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తూ వాళ్ల యొక్క మనోధైర్యాన్ని ఏకాగ్రత, క్రమశిక్షణకు ఆటలు ఎంతో ముఖ్యమని తెలియజేస్తూ వారి సంతోషాన్ని వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొని పిఇటి గెలిచిన క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు.

# నేటి నుండి డిఎస్సి సర్టిఫికెట్ వెరిఫికేషన్

మహబూబాబాద్,సెప్టెంబర్30,ప్రభాతవార్త: జిల్లా సెలక్షన్ కమిటీ రిక్రూట్‌మెంట్ ద్వారా 381పోస్టులకు గాను సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని స్థానిక ఫాతిమా హైస్కూల్లో 1:3 ప్రకారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు సర్టిఫికేషన్ వెరిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. డిఎస్ఈ హైదరాబాద్ వారితో అభ్యర్థులకు వ్యక్తిగతంగా మెసేజ్‌లు గాని, మెయిల్స్ గాని పంపబడుతాయని మెసేజ్ వచ్చిన వారు మాత్రమే సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాలని తెలిపారు. అక్టోబర్ 1 నుండి 5వరకు ఈ వెరిఫికేషన్ ఉంటుందని ఈ వెరిఫికేషన్‌కు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో పాటు రెండు జీరాక్స్ సెట్‌లు తీసుకరావాలని సూచించారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా సర్టిఫికేట్ వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు.

# ఖమ్మం టేబుల్ టెన్నిస్ జట్ల విజయపరంపర

### తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ జట్టులో స్థానం సాధించిన ఖమ్మం బాలబాలికలు

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: ఈ నెల 27,28,29 తేదీల్లో రంగారెడ్డి జిల్లా కాంప్రిహెన్సివ్ టేబుల్ టెన్నిస్ అకాడమీ నందు జరిగిన స్కూల్‌గేమ్స్‌ఫెడరేషన్ అండర్ 19 బాలుర బాలికల టేబుల్ టెన్నిస్ పోటీలు నందు ఖమ్మంజిల్లా బాలబాలికలు బాలురు సిల్వర్, బాలికలు బ్రాంజ్ మెడల్‌తో విజేతలుగా నిలిచి అభినందనలు అందుకున్నారు. 19 సంవత్సరాల రాష్ట్ర స్థాయి జట్టు ఎంపిక పోటీల్లో ఖమ్మం జిల్లాకు చెందిన పిట్టల



మోహిత్ కృష్ణ, గోర్కి పబ్లిక్ స్కూల్ టి.శ్రీ అమృత హార్వెస్ట్ పబ్లిక్‌స్కూల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని స్కూల్ గేమ్స్ కార్యదర్శి మూసా అలీమ్ తెలిపారు. ఖమ్మం జిల్లా స్కూల్ గేమ్స్ చరిత్రలో 19 సంవత్సరాల బాలుర విభాగంలో సిల్వర్ మెడల్ బాలికల విభాగంలో బ్రాంచ్ మెడల్ సాధించటం ఇదే తొలిసారి అని కోచ్ సాంబమూర్తి తెలిపారు.రాష్ట్ర స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించిన ఖమ్మం జిల్లా అండర్ 19బాలికలను ఖమ్మంజిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు బాలసాని విజయ్‌కుమార్ అభినందించారు. ఇటువంటి అద్భుత ఫలితాలు సాధించడం పట్ల ఖమ్మం జిల్లాలో టేబుల్ టెన్నిస్‌కు పెరుగుతున్న ఆదరణ కోచ్ యొక్క కృషి వల్లనే ఈ ఫలితాలను సాధించామని వారు పేర్కొన్నారు. జిల్లా క్రీడా అధికారి సునీల్‌కుమార్‌రెడ్డి, క్రీడాకారుల అభివృద్ధితో ఖమ్మంజిల్లా టేబుల్ టెన్నిస్‌కి మంచి రోజులు వచ్చాయని చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా అండర్19 విభాగంలో మెడల్స్ సాధించినపట్ల అభినందిస్తూ విద్యార్థులని మరింత ముందుకు పోవాలని ఆశించారు. ఖమ్మం టేబుల్ టెన్నిస్ విద్యార్థులు విజయాలు సాధించడం పట్ల ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ ప్రవీణ్, కొండ శ్రీధర్‌రావు, డాక్టర్ జొన్నలగడ్డ శశికుమార్, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డాక్టర్ సుమంత్, సంపేట ఉపేందర్, రామచందర్ ఎస్.కె.జానీపాషా, కోటగిరి ప్రవీణ్‌కుమార్, ట్రెజరర్ పరిటాల చలపతి, మహిళా ఉపాధ్యక్షురాలు అనుమోలు శృతి, కామేశ్వరి, గోరెంట్ల భవ్యచంద్ర, చైతన్య జాయింట్ సెక్రటరీ ఎస్.కె.మజహర్, రాజేష్, ఆనంరెడ్డి, సాయిశివ, ఎల్లప్రోలు లాలయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రూ,. 2లక్షల విలువ గల గంజాయి పట్టివేత...

### పట్టుబడిన వారంతా బీటెక్ విద్యార్థులుగా గుర్తింపు

కొణిజర్ల, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : మండల పరిధిలో గల పల్లిపాడు గ్రామ సమీపంలో అనుమానస్పదంగా తిరుగుతున్న ముగ్గురు యువకులు నుండి రూ. 2లక్షలు విలువైన 8.5కేజీల గంజాయిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు వారు తెలిపిన వివరాలు ప్రకారం కొణిజర్ల మండలం, పల్లిపాడు గ్రామ సమీపంలో ఎక్సైజ్ పోలీసులు ఆర్టీసీ బస్సులను తనిఖీ చేస్తుండగా భద్రాచలం నుండి ఖమ్మం వెలుతున్న ఆర్టీసీ బస్సులో ముగ్గురు యువకులు ప్రయాణిస్తూ బ్యాగులో గంజాయిని తరలిస్తున్నారని పోలీస్ తనిఖీలు తెలుసుకున్న ముగ్గురు యువకులు బస్సు దిగి పల్లిపాడు



సమీపంలో అనుమాన్పదంగా తిరుగుతుండగా ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న బ్యాగులను చెక్ చేయగా 8కేజీల 500ల గ్రాములు గంజాయి లభ్యం అయినదని, అట్టి విలువ సుమారు రూ. 2లక్షలు ఉంటుందని, పట్టుపడ్డ ముగ్గురు యువకులైన చంద్రబాబు, అఫ్రోజ్, అజిత్‌లు నెల్లూరుకు చెందిన బిటెక్ చదువుతున్న విద్యార్థులుగా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేశామని సీఐ మమత, ఎస్సై సాయిరాం తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ... గంజాయిని అక్రమంగా తరలించడం లేదా విక్రయించడం గాని చేయడం చట్టరీత్యా నేరం. కావునా ఎవరైనా అట్టి చర్యలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నిల్వ ఉన్న గంజాయి దహనం

### - శాస్త్రీయ పద్ధతి ప్రకారం నిర్వీర్యం- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల మేరకు
### - మంచుకొండ అటవీప్రాంతంలో ధ్వంసం - పోలీస్ ఫైరింగ్ రేంజ్‌లో 624 కేజీల గంజాయి

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పట్టుబడి నిల్వ ఉన్న ఎండు గంజాయి సోమవారం ధ్వంసం చేశారు. ఈ మేరకు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ పత్రికలకు విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో పట్టుబడిన 624 కిలోల ఎండు గంజాయిని గత కొంతకాలంగా నిందితుల నుండి పట్టుకొని నిలువ చేశారు. పోలీస్ స్టేషన్లో పట్టుబడి సీజ్ చేసిన ఎక్కువ కాలం నిల్వ ఉంచకూడదనే ఉద్దేశంతో నిర్వీర్యం చేశారు.



జిల్లాలో అక్రమంగ గంజాయి రవాణా అమ్మకాలు జరిపిన నేరస్థులను వివిధ సందర్భాల్లో కేసులో నమోదు చేసి అరెస్టు చేసిన విషయం తెలిసిందే, నిందితులు కటకటాలలో ఉన్నప్పటికీ పోలీస్ స్టేషన్లో పేరుకుపోయిన గంజాయి నిల్వలను బయటకు తీసి ఈ నిర్ణయం తీసుకున్నారు. జిల్లాలో ఎండు గంజాయి కేసుల్లో ఖమ్మం వన్‌టౌన్ ,టూటౌన్, త్రీటౌన్, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, వేంసూర్, కల్లూరు పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన కేసుల్లో నేరస్తులు పట్టుబడ్డారు. ఈ మేరకు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో నిలవ ఉన్న గంజాయి సరుకులు కేంద్రా, రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు మంచుకొండ పోలీస్ ఫైరింగ్ రేంజ్ అటవీ ప్రాంతంలో కాల్చి బూడిద చేశారు. అడిషనల్ డీసీపీ నరేష్‌కుమార్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో సీఐలు ఉదయ్‌కుమార్, జనార్దన్, రమేష్, ఉస్మాన్‌షరీఫ్, కల్లూర్ ఎస్ఐ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రైటర్లే... రిజిస్ట్రార్‌లు...

### - మ్యారేజీ టూ ల్యాండ్.... - ఏ సర్టిఫికెట్ కావాలన్నా వీళ్లను కలవాల్సిందే...
### - వీరు చెప్తేనే అధికారి సంతకం పెడతారు... - అవినీతి అక్రమాలకు అడ్డాగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం

కొత్తగూడెం టౌన్, ౼ ప్రభాతవార్త: అసలు బాస్ ఉన్నా లేకపోయినా... ఆయనతో అసలు సంబంధమే లేదు... అంతా మేం చూసుకుంటాం... ఫోన్‌లో సార్‌తో మాట్లాడి మీ పని అయ్యేలా చేస్తాం... మమ్మల్ని నమ్మండి అంటూ కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ వద్ద ఉన్న రైటర్లు... జిరాక్సు సెంటర్ల వారు చెప్పున్న ముచ్చట ఇది. ఎందుకంటే మ్యారేజీ నుంచి ల్యాండ్ రిజిస్ట్రేషన్ వరకు అంతా వీళ్లే చూసుకుంటారంటా... కేవలం మనం అన్ని ఆధారాలు ఇచ్చేసి వారు అడిగినంత డబ్బులు, చెప్పిన చోట సంతకం చేస్తే చాలంటా... అది కూడా ఆఫీస్‌లో వెళ్లి కాదండోయ్.. ఏకంగా వారి జిరాక్సు షాపుల్లోనే దుకాణం పెట్టేస్తున్నారు. ఎవరైనా తెలియక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోకి వెళ్తే అక్కడ ఉండే వారు అక్కడ కాదు మీరు తెచ్చిన అన్ని ఆధారాలు సరిగా ఉన్నాయా లేదా, ఒకసారి చెక్ చేసుకొని అన్నింటి జిరాక్సులతో బయట ఉన్న జిరాక్సు సెంటర్‌లో ఒక ధరఖాస్తు ఉంటుందని అక్కడ పూర్తి చేసుకొని తెస్తే మేం చూస్తామంటూ



అమాయకులను పంపించేస్తున్నారు. దీంతో వారు చేసేదేమీ లేక వారు చెప్పినట్లే అక్కడికి వెళ్లి మరీ తమ ధరఖాస్తులను రాయించుకొని వారు అడినంత ముడుపులు ఇచ్చుకొని తమ పని అయిపోతుందిలే అంటూ వెళ్లిపోతున్నారు. ఇది నిత్యం జరిగే దందానే. కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్దకు వెళ్లి ఉదయం నుంచి సాయంత్రం వరకు పరిశీలిస్తే అన్ని విషయాలు అర్థమైపోతాయి. అసలు జిరాక్సు సెంటర్లు నడిపే వారు, బయట ధరఖాస్తులు రాసేవారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఉన్నతాధికారుల రూమ్‌లో వెళ్లి మరి సంతకం చేయిస్తున్నారంటే వాళ్లకు, వీళ్లకు ఎంతలా కనెక్షన్ ఉందో తెలుస్తోందని పలువురు చెప్పున్నారు. అధికారులు చెప్పకపోతే వీళ్లెందుకు తీసుకుంటారు. అసలు ఎలాంటి కష్టపడకుండానే డబ్బులు జేబులో వచ్చేస్తుంటే ఎవరు మాత్రం ఈ దందాను వదిలేస్తారా చెప్పండి. ఇప్పటికైనా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సబ్ రిజిస్ట్రార్ సార్... మీ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఓ కన్నేసి ఇకముందు అలాంటివి జరగకుండా చెక్ పెట్టాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## నేరాలు-దారుణాలు

### బావి జీవితం సుఖశాంతులతో గడపాలి - జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్



క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు, సిబ్బంది బావి జీవితం సుఖశాంతులతో గడపాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆకాంక్షించారు, ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ హోంగార్డు ఆఫీసర్లను సోమవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో శాలవాలతో సన్మానించి జ్ఞాపికలు అందచేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం వివిధ విభాగాల్లో బాధ్యతాయుతమైన విధులు నిర్వహించి పోలీసులు ప్రజలకు సేవలు చేశారని కొనియాడారు, పదవి విరమణ తన వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదని విధి నిర్వహణలో అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. ప్రశాంత వాతావరణంలో ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి జీవిత ప్రయాణంలో ముందుకెళ్లాలని సూచించారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఎస్ఐ ఎస్‌కె.ఉస్మాన్‌అలీ, ఏఆర్ ఎస్ఐ ఏ.వీరభద్రరావు, ఏఎస్ఐ ఎండి.అఫ్జల్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎస్.కామేశ్వరరావు, హోంగార్డులు ఎస్‌కె.గౌస్, ఎస్‌కె. మౌలాలి, సిహెచ్.కోటేశ్వరరావు లను పోలీస్ కమీషనర్ పూలమాలలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్‌లు నరేష్‌కుమార్, ప్రసాద్‌రావు, ఆర్ఐ కామరాజు, సురేష్, సెక్రెటరీ వెంకటేశ్వర్లు హోంగార్డు అధ్యక్షుడు రఫీ తదితరులు పాల్గొన్నారు.

### నాటుసారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

పినపాక, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : అక్రమంగా నాటుసారా తరలిస్తున్న వ్యక్తిని ఇ.బయ్యారం పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ఐదు లీటర్ల సారాయిని తరలిస్తూ బిటిపిఎస్‌వైపు వెళ్తుండగా అతని నుంచి నాటుసారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా అక్రమంతా నాటుసారా తయారు చేసినా, అక్రమంగా తరలించినా, ముడిసరుకులు సరఫరా చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

### ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి....



కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త: కామేపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ సీహెచ్ సుధాకర్ కోరారు. స్థానిక కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు, రైతుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ... సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.గోవిందాల బంజరకు చెందిన వారు భూ సమస్యను పరిష్కరించాలని ప్రజావాణిలో ధరఖాస్తు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డి, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బి.వసంత్, వర్క్ ఇన్స్పెక్టర్ బి.అంజారాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీ, ముచ్చర్ల హాస్టల్ వార్డెన్ జే.వేణు, ఏపీఎం కట్టా సురేంద్రబాబు త దితరులు పాల్గొన్నారు.




## పంచాయతీరాజ్ డిప్యూటీ డీఈ పదవి విరమణ వేడుకలు

**-సన్మానించిన ఎమ్మెల్యే డా.తెల్లం, ఉద్యోగులు, ప్రముఖులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ డీఈగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన పులిపాటి వెంకటేశ్వరరావుకు సోమవారం స్థానిక గుప్తా ఫంక్షన్‌హాల్ నందు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు హాజరై శాలువాతో సన్మానించారు. తన శేష జీవితం ఆనందాలతో ముందుకు సాగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. పులిపాటి వెంకటేశ్వరరావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి, భద్రాచలం డీఈ, మణుగూరు డీఈ, ఖమ్మం ఎస్సీ, బూర్గంపహాడ్ తహసిల్దార్, మణుగూరు తహసిల్దార్, మండల నాయకులు ఎం.డి.నవాబ్, భీమవరపు వెంకట్‌రెడ్డి, అరికెల తిరుపతిరావు, కృష్ణ, బోగాల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని సన్మానించారు.

## నూతన ఎంఈవోను సన్మానించిన మహిళా సంరక్షణ సమితి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం మండల విద్యాశాఖాధికారి నూతనంగా బాధ్యతలు చేపట్టిన బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.రమను సోమవారం భద్రాద్రి మహిళా సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీ.రమ సారథ్యంలో భద్రాచలం మండలంలో మరింత విద్యాభివృద్ధి దిశగా ముందుకు వెళ్లాలని, పిల్లలకు చక్కని విద్యాసేవలందిస్తారని అభిలాషించారు. కార్యక్రమంలో ఎస్.నర్మదా, అపర్ణ, పద్మ, మల్లిక, ధనలక్ష్మి, జానకి, జ్యోతి, రజని, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలి

**-జిల్లా కలెక్టర్ వినతి**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::



భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీలో జనావాసాల మధ్య నిర్మిస్తున్న సెల్ టవర్‌ను నిలుపుదల చేయాలని కోరుతూ జగదీష్ కాలనీ ప్రజలు జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ నందు వినతిపత్రాన్ని అందించారు. వెంటనే తగు విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్‌కు తెలిపారు. కార్యక్రమంలో సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా రమేష్, పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అంబుజీ రత్నం, నాగమణి, బోడా మణి, సిదరగడ్డ హరీష్ మంగ, వినయ్, గద్దం శివ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ధ్వజస్తంబానికి భారీ విరాళాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :




భద్రాచలం గోదావరి తీరాన వెలసిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో నూతన ధ్వజస్థంభ స్థాపనకు చేయూతగా దాతలు నిలిచారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ .. ఆలయానికి మూలవిరాట్ ఎంత ముఖ్యమో ధ్వజస్థంభం కూడా అంతే ముఖ్యమని, సుబ్రహ్మణ్య ఆలయ పూజారి వివరించారు. ఆలయం నిర్మాణం కోసం అభివృద్ధి కోసం పూజారి ఎంతగానో పాటుపడడాన్ని పలువురుప్రముఖులు అభినందించారు. ఈ సేవధ్యంలో కనకమేడల రామకోటేశ్వరరావు రూ.2,00,116లు, సాగర్ రూ.50,116లు విరాళాలు ఇచ్చారు. అదేవిధంగా పలువురు భక్తులు తమ వంతు విరాళాన్ని స్థాపనలో పాల్గొన్నారు.

## న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని జీఎస్‌పీ రిలే దీక్షలు

**-మద్దతు తెలిపిన సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం కేంద్రంగా ఒక న్యాయ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ గోండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఐటిడిఏ ధర్నా చౌక్ వద్ద సోమవారం రిలే దీక్షలను చేపట్టారు. దీక్షలకు సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకురాలు కెచ్చెల కల్పన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జీఎస్‌పీ నాయకులు మాట్లాడుతూ .. గిరిజన ప్రాంతంలో న్యాయ కళాశాలను ఏర్పాటు చేయడం వలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పేద విద్యార్థులు చదువుకోవడానికి వీలుందని, జీఎస్‌పీ రాష్ట్ర బృందం నెల రోజుల ముందు 12 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవో ఇచ్చామని, కానీ ఆ వినతిపై దృష్టి సారించలేదని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీఎస్‌పీ రాష్ట్ర కన్వీనర్ సోందె వీరయ్య, రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, సున్నం సుబ్బయ్య, పాయం సన్యాసి, పార్వతి, సున్నం సీతక్క, పాయం కాంతమ్మ, భయం తిరుపతమ్మ, కారం చిన్నయ్య, పురం తులసి, పాయం భద్రమ్మ, గుర్రాల భవాని పాల్గొన్నారు.

## అక్షర ప్రతిభా పురస్కారం అందుకున్న ఉపాధ్యాయుడికి సన్మానం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామంలో ఉన్న జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న డి.బాబు అనే ఉపాధ్యాయుడికి రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారం అవార్డు వరించిన విషయం విధితమే. 2024 సంవత్సరంకు గాను విద్యార్థులకు అందించిన నాణ్యమైన విద్య, పదిలో నూరుశాతం ఫలితాలు అందించడంలో ప్రత్యేక పాత్ర పోషించిన హిందీ ఉపాధ్యాయుడు బి.బాబు ఈ నెలలో సూర్యాపేటలోని శ్రీలక్ష్మీ వంక్షన్‌హాల్‌లో పలువురు చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ క్రమంలో తమ స్నేహితులైన బూర్గంపహాడ్ న్యూసెంచరీ హై స్కూల్ కరస్పాండెంట్ ఆశిక్ (లైక్), సారపాక బ్రిలియంట్ పాఠశాల కరస్పాండెంట్ బీఎన్ఆర్ సోమవారం మోరంపల్లి బంజర పాఠశాలలో అవార్డు పొందిన ఉపాధ్యాయుడు బాలుని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు బస్‌పాసులు జారీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం మండలంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద భద్రాచలం ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో దివ్యాంగులకు బస్సు పాస్‌ల జారీ కార్యక్రమం సోమవారం జరిగింది. భద్రాచలం డిపో మేనేజర్ తిరుపతి ఆదేశాల మేరకు ఆర్టీసీ సిబ్బంది ఆధ్వర్యంలో బస్‌పాస్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 46 మంది దివ్యాంగులకు బస్‌పాస్‌లను జారీ చేశారు. ఆర్టీసీ ద్వారా జారీ చేసిన బస్‌పాస్‌లను సద్వినియోగం చేసుకోవాలని వారు దివ్యాంగులకు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ సిబ్బంది బంగ్రాజు, కే.వీ.రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులను ఖండించాలి

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం సారపాకలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మండల సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు పులపెల్లి సుధాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ .. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంకు ప్రజాక్షేత్రంలో రోజురోజుకు తమ ప్రభావం తగ్గిపోతున్నందున కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్న చోట మంత్రులపై, నాయకుల ఇళ్లపై ఈడీ పేరుతో దాడులు చేపించి తమ వైపు తిప్పుకోవాలని చూస్తుందని, ఇటువంటి పరిణామాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహించరని హెచ్చరించారు. ప్రజా నాయకుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఈడీ చేత దాడులు చేయించడమంటే ఇది బీజేపీ దాడులుగా పరిగణించాల్సి ఉంటుందని, బీజేపీ చేస్తున్న దుశ్చర్యను ప్రతి ఒక్కరూ ఎండగట్టాలని కోరారు. అందుకోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే కాలంలో ఈ రాష్ట్రంలో బీజేపీ మనుగడ ఉండకుండా చేయుటకు కంకణబద్ధులు అవుతారని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటల శేశిరెడ్డి, పడాల మల్లేష్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, దుగ్గంపూడి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్‌సీ పరీక్షల్లో దుమ్ముగూడెం వాసికి జిల్లా రెండవ ర్యాంకు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన డిఎస్‌సీ పరీక్ష ఫలితాల్లో దుమ్ముగూడెం మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన ఆదివాసీ విద్యార్థి సోందె ఆంజనేయులు జిల్లా రెండవ ర్యాంకును సాధించాడు. దీంతో పలువురు ఆదివాసీ నాయకులు యువత అతనిని అభినందిస్తున్నారు. ఓపెన్ బీఏలో ఉత్తీర్ణత సాధించి భద్రాచలంలో బీఈడీ అభ్యసించి ఇటీవల జరిగిన డీఎస్‌సీ పరీక్షలకు హాజరయ్యాడు. ఆ పరీక్షల్లో 76.07 శాతం మార్కులు సాధించి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో సెకండ్ ర్యాంకును సాధించాడు. మారుమూల గిరిజన గ్రామమైన మహాదేవపురంలో నిరుపేద కుటుంబంలో జన్మించి చదువుపై మక్కువతో పోటీ పరీక్షలకు సిద్ధమై డీఎస్సీ పరీక్షలు రాసాడు. తాను అనుకున్న లక్ష్యం సాధించడంతో ఆ కుటుంబంతో పాటు ఆ గ్రామంలో ఆనందం వెల్లువిరిసింది. విద్యార్థితో పాటు తల్లిదండ్రులైన రాంబాబు, కనకమ్మలను పలువురు అభినందించారు.

# సీఎంపీఎఫ్ పెట్టుబడిలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ చేయాలి

- ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావాల్సిన రూ.33 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి
- సింగరేణి ఆర్థిక పరిస్థితి, నికర లాభాలు, కార్మికుల వాటాపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- ఈఎంఎస్ ఆధ్వర్యంలో హెడ్డాఫీస్ ఎదుట మహాధర్నా





**కొత్తగూడెం, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:** సింగరేణి ప్రధాన కార్యాలయం కొత్తగూడెం ఎదుట అఖిలభారత ఖదాన్ మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ పిలుపు మేరకు హెడ్డాఫీస్ రెండు గేట్‌లు బంద్ చేసి మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతంగా అప్పాని శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రధాన కార్యదర్శి సారంగపాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్, సీపీఆర్ఎంఎస్ ఎన్ఈ పి. మాధవ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... సీఎంపీఎఫ్ పెట్టుబడిలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి, సీఎంపీఎఫ్ నష్టపోయిన వెయ్యి కోట్లను రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సింగరేణిని ఆర్థికంగా నష్టపరుస్తుందని, ఇంగరేణికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్కో నుంచి రావాల్సిన రూ.32,692 వేల కోట్ల బకాయిలను చెల్లించకపోవడం వల్ల నికర లాభాల నుంచి సంస్థ విస్తరణకు, అభివృద్ధికి రూ.2289 కోట్లను పక్కకు పెట్టి కార్మికుల లాభాల వాటా తగ్గించారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఆర్తిక పరిస్థితి, నికర లాభాలు, ఆర్మికుల వాటాపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని కోరారు., కారిమకుల గుర్తింపు ఎన్నికల్లో కాంగ్రెస్ మంత్రులు ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నాయకులు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలని, కార్మికులకు సొంతింటి పథకంలో భాగంగా 2 గుంటల ఇంటి స్థలం ఇవ్వాలని, ఇన్కంట్యాక్స్ రీయంబర్స్‌మెంట్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాసింగ్, శ్రీనివాసులు, వినయ్, మాదాసి రవీందర్, టీఎస్ పవన్‌కుమార్, ప్రదీప్, మహేష్, సతీష్, సుజేందర్, మల్లేష్, లీలా కృష్ణ, లట్టి జగన్‌మోహన్, ఏరియా ఉపాధ్యక్షుడు జీవీ కృష్ణారెడ్డి, మొగిలిపాక రవి, సృజన్, వడ్డేపల్లి కుమార్, ఊట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.,




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## బీపీఎల్ స్కీం కింద 930 కొత్త మీటర్లకు ధరఖాస్తుల స్వీకరణ



**చంద్రుగొండ, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:** బీపీఎల్ స్కీం కింద నాలుగు మండలాల్లో 930 కొత్త విద్యుత్ మీటర్లకు ధరఖాస్తులు స్వీకరించినట్లు కొత్తగూడెం రూరల్ ఏడీఈ యాసిన్ చెప్పారు. చంద్రుగొండ విద్యుత్ ఉప కేంద్రం కార్యాలయంలో సోమవారం మద్యాహ్నాం వరకు వచ్చినర ధరఖాస్తులను పరిశీలించారు. చంద్రుగొండలో 285, అన్నపురెడ్డిపల్లిలో 180, జూలూరుపాడులో 245, సుజాతనగర్‌లో 220 కొత్త విద్యుత్ మీటర్ల ధరఖాస్తులు వచ్చాయన్నారు. చంద్రుగొండ మండలంలోని గుర్రాయిగూడెం, పోకలగూడెం, తుంగారం పంచాయతీలు ప్రధానమంత్రి జుగల్ స్కీం కింద ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ మూడు పంచాయతీల్లో కొత్త విద్యుత్ మీటర్లు, కొత్త లైన్లు, విద్యుత్ నియంత్రికలను ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈ మూడు పంచాయతీల్లో సర్వే చేసి అవసరమైన వాటిని గుర్తిస్తారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి విద్యుత్‌శాఖ ఏఈలు ఎంఎల్ నర్సింహారావు, సాయితరుణ్‌లు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేది లేదు



**చుంచుపల్లి, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:** నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైన్లు, ఇతర అబివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించకుంటే ఉపేక్షించేది లేదని, లాంటి లోపాలున్నా అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. మండల పరిధిలోని విద్యానగర్ కాలనీలో రూ.67 లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... డీఎంఎఫ్టీ, ఎస్‌డీఎఫ్, ఎన్ఆర్జీఎస్ తదితర పథకాల కింద విడుదలైన నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే 70 శాతం మేర పనులు పూర్తయ్యాయని అన్నారు. మిగిలి ఉన్న రోడ్లు, డ్రైనేజీలకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. విద్యానగర్ పరిధిలోని చింతలచెరువు అభివృద్ధికి రూ.కోటి మంజూరయ్యాయని పనులు పూర్తైతే ముంపు సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో అశోక్ కుమార్, డీఈ సత్యనారాయణ, ఏఈ నాగేందర్, మతిన్, స్థానికులు చీకటి కార్తీక్, మాధవరావు, కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మణ్, ప్రసాద్, రామకృష్ణ, రవిబాబు, కృష్ణ, కృష్ణమూర్తిలు పాల్గొన్నారు.,

## ఎస్అండ్‌పీసీ క్రెడిట్ సొసైటీ షేర్ క్యాపిటల్‌పై వచ్చిన లాభాలు పంపిణీ



**కొత్తగూడెం, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ ఎస్అండ్‌పీసీ కో ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను షేర్ క్యాపిటల్‌పై వచ్చిన లాభాలను సొసైటీ సభ్యులకు సోమవారం పంపిణీఅ చేశారు. జీఎం సెక్యూరిటీ శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోనేరు చిన్ని, డీవైజీఎం వేణుమాధవ్, సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్‌ల సమక్షంలో డివిడెంట్ సేఒసైటీ సభ్యులకు పంచారు., సొసైటీ గురించి జీఎం మాట్లాడుతూ... 49 సంవత్సరాల నుంచి అత్యున్నతమైన సేవలు అందిస్తూ కార్మికులకు పిల్లల చదువులకు, పెండ్లిలకు, వారి కుటుంబ అవసరాలకు పొదుపుగా వినియోగించుకోవాలని, సింగరేణిలో మంచి లాభాల్లో నడుస్తునర్న సొసైటీకి మా తరపు నుంచి కూడా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు., ఈ కార్యక్రమంలో ఒదెల విజేందర్, ఎన్‌వీ రమణ, ఎం.శ్రీను, లక్ష్మీనారాయణ, రేష్మ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జేవీ మోహన్, ముప్పాని సోమిరెడ్డి, ఆంతోటి పాల్, కృష్ణ, సామంతుల శంకర్, కుదురుపాక రాజేంద్రప్రసాద్, పోతు రవిలు పాల్గొన్నారు.


## డీజీపీ చేతుల మీదుగా ప్రశంస అందుకున్న ఏఎస్సైని అభినందించిన ఎస్పీ



**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:** వర్టికల్స్ వారీగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రతిబ కనపర్చిన అధికారులకు ఇటీవల తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. జిల్లా నుంచి జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న తిరుపతిరావు బెస్ట్ విచారణ అధికారిగా డీజీపీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు., ఈ సందర్భంగా సోమవారం ఎస్పీ రోహిత్‌రాజు సదరు ఏఎస్సైని ప్రతేఉ్యకంగా అభినందించారు. పోలీస్‌శాఖలో పనిచేసే ప్రతీ ఒక్కరూ తమకు అప్పగించిన విధులను బాధ్యతతో నిబద్ధతతో నిర్వర్తిస్తే ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు., డీఎస్పీ రెహమాన్, జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై రాణా ప్రతాప్‌లు పాల్గొన్నారు.

## క్రీడాపోటీల్లో సత్తాచాటిన మహిళా కళాశాల విద్యార్థినులు

- అభినందించిన జీఎం ఎడ్యుకేషన్ శ్రీనివాస్



**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:** స్థానిక సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కాలేజీ విద్యార్థినులు ఈ నెల 19, 20 తేదీల్లో హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ గ్రౌండ్‌లో తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీల్లో వివిధ విభాగాల్లో పాల్గొని తమదైన శైలిలో అత్యుత్తమ ప్రతిభకనపర్చి పలువురి ప్రశంసలు అందుకున్నారు. బీకాం చదువుతున్న ఇందు తెలంగాణ ఎయిడ్ కంట్రోల్ సొసైటీ రాష్ట్రస్థాయిలో పాల్గొని 5కే రన్‌లో ప్రతమ స్థానంలో నిలిచింది. బంగారు పతకంతో పాటు రూ.35 వేలు నగదును అందుకుంది. బీకాం చదువుతున్న వందన డిస్కస్‌త్రోలో పాల్గొని మొదటి స్థానంలో నిలిచింది. బీజెడ్సీ చదువుతున్న సంగీత మొదటి స్థానంలో నిలిచింది. గెలుపొందిన వారు అక్టోబర్ 18, 19, 20 తేదీల్లో గుంటూరులో జరగబోయే నేషనల్స్‌లో పాల్గొననున్నారు. వీరిని కళాశాల జీఎం ఎడ్యుకేషన్ శ్రీనివాసరావు, సునీల్‌కుమార్, ప్రిన్సిపాల్ శారద, పీడీ సావిత్రి తదితరులు పాల్గొని అభినందించారు.

## ఏఎస్సైలను సన్మానించిన జిల్లా ఎస్పీ



**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:** పోలీస్‌శాఖలో ఏఎస్సైలుగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన శ్యాంసుందర్‌రావు, శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా ఉన్న శ్యాంసుందర్‌రావును, భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా ఉన్న శ్రీనివాసరావుల సర్వీసు ఈరోజుతో ముగుస్తుందని అన్నారు. 40 సంవత్సరాల పాటు క్రమశిక్షణతో పోలీస్‌శాఖలో ఇధులు నిర్వహిస్తూ సేవలు అందించిన ఈ ఇద్దరు అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం నుంచి వారికి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్‌ను త్వరితగతిన అందజేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఏసోబు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళ శక్తి యూనిట్‌లను ప్రారంభించిన ఎమ్మెల్యే



*ములకలపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

ఇందిరా మహిళ శక్తి ద్వారా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన యూనిట్‌లను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ ద్వారా మండల స్వయం సహాయక బృందాలకు రూ.25కోట్లు కేటాయించింది ఇందులో భాగంగా మండలంలని జగన్నాధపురం, నర్సాపురం, ములకలపల్లి, పాతూరు, పూసుగూడెం గ్రామాలలో అంకిత మండల సమైఖ్యల ద్వారా మంజూరైన పుట్ట గొడుగుల పెంపకం, పెరటికోళ్ళ పెంపకం, మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్‌లను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ పేదరిక నిర్మూలనలో భాగంగా మహిళల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మండలానికి రూ.25కోట్లు కేటాయించడం జరిగిందాన్నరు. ఈ నిధులను మహిళలు సద్వినియోగం చేసుకొని స్వయం సహాయక సంఘాలను అభివృద్ధి పథంలో నడుపుకుంటే తన వ్యక్తిగత నిధుల నుండి రూ.1కోటి రూపాయలను అంకిత మండల సమైఖ్య సంఘానికి అదనంగా అందిస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే త్వరలో స్వయం సహాయక సంఘాలకు మరికొన్ని యూనిట్‌లను అందజేస్తామని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ మహాలక్ష్మి, డిపిఎం సునందన్, ఎపిఎం సంపత్ కుమార్, ఎంపిఓ లక్ష్మయ్య, పిఆర్ ఎఇ సురేష్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ వర ప్రసాద్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వందేళ్లుగా ఎర్రజెండానే భరోసా

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*

కార్మికులకు, కర్షకులకు, పేద వర్గాలకు ఎర్రజెండానే భరోసాగా నిలుస్తోందని, వందేళ్లుగా ప్రజలపక్షం వహిస్తూ బలమైన రాజకీయ శక్తిగా సీపీఐ నిలబడిందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలోని ఉమ్మడి ఉల్వనూరు పంచాయతీ పరిధిలోని ఉల్వనూరు ఎస్సీ కాలనీ, నరసింహాసాగర్ ప్రాంతాల్లో సోమవారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశం సందర్భంగా ఉల్వనూరు ఎస్సీ కాలనీ శెట్టి ప్రసాద్, అమృతరావు, మెరుగు రాయలమ్మ, సుగుణ, నరసింహాసాగర్ వజ్జా వాసు, కాలం ఎర్రయ్య, నరసింహారావు, రమణమ్మ, కోరం లక్ష్మీల నేతృత్వంలో వివిధ గ్రామాల నుంచి వంద కుటుంబాలు కూనంనేని, సాబీర్‌పాషాల సమక్షంలో సీపీఐలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ... గడిచిన తొమ్మిది నెలల కాలంలో మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. నియోజకవర్గ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్నామన్నారు. ప్రజలు సుధీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రజల మౌలిక అవసరమైన తాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం, మెరుగైన ప్రభుత్వ వైద్యం కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికా బద్దంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇప్పటికే గెలుపు ఫలాలు ప్రజల దరిచేర్చామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల్లో బాధ్యతలు చేపట్టి పార్టీ విస్తరణకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, అడుసుమిల్లి సాయిబాబా, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, సుధాకర్, ఇట్టి వెంకట్రావ్, మన్నెం వెంకన్న, శనిగరపు శ్రీనివాస్‌రావు, కోటి నాగేశ్వరరావు, వేములపల్లి శ్రీను, మాజీ ఎంపీటీసీ దారా శ్రీను, వైఎస్ గిరి, జకరయ్య, సత్యనారాయణ, అప్పారావు, లాల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కార్మిక క్షేత్రంలో గడపాలి

### - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:*

ఆర్మిక సంఘంలో పనిచేస్తున్న నాయకులు, ప్రతినిధులు తమ పదవీ విరమణ చేయడం వల్ల కార్మికులకు మరింత సేవలు అందించేందుకు వెసలుబాటు లభిస్తుందని, దాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని మరింత సేవలు అందించాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. యూనియన్ కార్పోరేట్ బ్రాంచి సెక్రటరీ ఎస్‌వీ రమణమూర్తి పదవీ విరమణ సందర్భంగా సివిల్ విబాగం, యూనియన్ ప్రతినిధి , సీపీఐ చుంచుపల్లి మండల నాయకుడు వాసిరెడ్డి ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా కమ్మ సత్రంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ... ఉద్యోగ విరమణ చెందినప్పటికీ కార్మిక క్షేత్రంలో ఉంటూ తమ సేవలను కొనసాగించాలని సూచించారు. పదవీ విరమణ అనంతరం వచ్చే డబ్బులను కార్మికులు జాగ్రత్తగా చేసుకోవాలని, అధిక వడ్డీలకు ఆశపడి ప్రైవేట్ సంస్థలకు, వ్యక్తులకు అప్పగించి నష్టపోవద్దని అన్నారు. ఈ కారర్యక్రమంలో సాబీర్‌పాషా, దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జున్‌రావు, వీరస్వామి, రాంచందర్, రవీందర్, నాగయ్య, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి సొసైటీ పాలకవర్గం కృషి

### - సొసైటీ ద్వారా 591 మంది రైతులకు

### రూ.1.77 కోట్ల రుణమాఫీ

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



*పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలంలోని రైతుల సంక్షేమానికి సొసైటీ పాలకవర్గం కృషి చేస్తుందని పాల్వంచ కో ఆపరేటీవ్ సొసైటీ అధ్యక్షుడు, డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు., పాల్వంచ సొసైటీ జనరల్ బాడీ సమావేశం సోమవారం సంగ కార్యాలయంలో నిర్వహించారు. మండలంలోని రైతులు, సొసైటీ సభ్యులు, పాలకవర్గం సభ్యులు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు రుణాలు పంపిణీ, ఎంఆర్‌పీ ధరలకు ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు పంపిణీ, ఒనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు లాంటి కార్యక్రమాలు చేపట్టి రైతులకు అందుబాటులో ఉంటున్నామన్నారు. పాల్వంచ సొసైటీ ద్వారా 591 మంది రైతులకు రూ.1 కోటి 77 లక్షలు రుణమాఫీ జరిగిందని అన్నారు., ఈ కార్యక్రమంలో కాంపెల్లి కనకేష్ పటేల్, ఏవో శంభోశంకర్, డీసీసీబీ సూపర్‌వైజర్ సురేష్, డైరెక్టర్లు బుడగం రాంమోహన్‌రావు, కనగాల నారాయణ, చౌగాని పాపారావు, సామా జనార్ధన్‌రెడ్డి, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, బర్ల వెంకటరమణ, సీఈవో లక్ష్మీనారాయణ, సురేందర్‌రెడ్డి, లక్ష్మీ, శోభారాణిలు పాల్గొన్నారు.






## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

### ఔషద మొక్కల ప్రాధాన్యత అందరూ తెలుసుకోవాలి



*పాల్వంచ టౌన్, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:*

ఔషద మొక్కల ప్రాధాన్యత అందరూ తెలుసుకోవాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి జగన్నాథపురం హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు., అనంతరం స్కూల్ గార్డెన్ పరిశీలించి మొక్కలు నాటారు. ఔషద మొక్కలు రణపాల, తులసి, తిప్పతీగ, ఇన్సులిన్, నేల ఉసిరి, ఆలోవెరా ప్రతీ విద్యాలయంలో వేయాలని, రణపాల ఆకు వారంలో ఒకసారి అయినా తింటే కిడ్నీ సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ వివేక్, ఎంపీవో నారాయణ, ఏపీవో పోరండ్ల రంగ, ఏపీఎం రాంబాబు, ఏవో శంకర్ పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లీం మహిళల కుట్టు మిషన్లను తక్షణమే పంపిణీ చేయాలి





*కొత్తగూడెం టౌన్, ఫిబ్రవరి 30 - ప్రభాతవార్త:*

జిల్లాలోని నిరుపేద ముస్లీం మహిళలకు మంజూరైన కుట్టు మిషన్లను తక్షణమే పంపినీ చేయాలని లేకపోతే నిల్వ ఉంచిన కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన దర్నాను ఉద్దేశించి సోమవారం ఆయన మాట్లాడారు. గత పభ్రుత్వం నిరుపేదలుగా గుర్తించి కుట్టు మిషన్లు మంజూరు చేసిందని, కానీ ఈ ప్రభుత్వం అధికారులు ఎందుకు పంపిణీకి ముందుకు రావడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక మైనార్టీ సంఘాలు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసినప్పటికీ కూడా స్పందించకపోవడం ఆధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. లబ్దిదారుల పేర్లు మార్చాలని ఆలోచన చేస్తూ నిరుపేదలకు అన్యాయం చేస్తూ చూస్తూ ఊరుకోమన్నారు. ఈ విషయంపై కలెక్టర్, ఎమ్మెల్యేలు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమూద్, రిజ్వానా, నసీమా, జిలాని, వేణు, మహేష్, పర్వీన్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జారెకు విఓఎల వినతి

*ములకలపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:*

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రంలో సెర్ప్‌లో పనిచేస్తున్న మండలంలోని విఓఎలు సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే జారెను ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ ఆధ్వర్యంలో కలుసుకొని సమస్యలు వివరించారు. విఓఎలకు ప్రతీనెల నేరుగా వేతనం అందించాలని, టిఎ డిఎలు స్టేషనరీ అలవెన్స్, భీమా సౌకర్యం, గ్రాడ్యూటి, పెన్షన్ సౌకర్యం కల్పించాలని, అర్హత కలిగిన వారికి పదోన్నతి కల్పించి సిసిలుగా అవకాశం కల్పించాలని కోరారు. కాగా వారి సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విఓఎలు పాల్గొన్నారు.

# ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక**

**-సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి**

**-దేవరాంపల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం**



కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలని కాటారం పిహెచ్‌సీ వైద్యాధికారిణీ డాక్టరన మంతెన మౌనిక అన్నారు. మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో సోమవారం డాక్టరన మౌనిక ఆదేశాల మేరకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గునియా, మలేరియా, కలరా వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. వారానికి రెండు రోజులు మంగళ, శుక్రవారాలు డ్రైడేలు పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్య శిబిరంలో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ వందన, హెల్త్ సూపర్ వైజర్ సరళ, హెల్త్ అసిస్టెంట్ టి.సమ్మయ్య, ఏఎన్ఎం పి.రచిత, ఆశాలు సరిత, జ్యోతి, లక్ష్మి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సొసైటీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలి

**-పిఏసిఎస్ ఛైర్మన్ తోటపల్లి ప్రశాంత్**



కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి(కె) బలోపేతానికి సమిష్టిగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిఏసిఎస్ ఛైర్మన్ తోటపల్లి ప్రశాంత్ కోరారు. సోమవారం సొసైటి సర్వసభ్య సమావేశం ఛైర్మన్ అధ్యక్షతన పిఏసిఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా సొసైటి అభివృద్ధి కోసం తీర్మాణాలను చేశారు. సొసైటి పటిష్టత కోసం పాటుపడాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీలో రూ.2లక్షలను ప్రతి ఒక్క రైతుకు ఎలాంటి ఆంక్షలు లేకుండా వర్తింపజేసే విధంగా ప్రభుత్వం ఆమోదించాలని తీర్మాణించారు. ప్రభుత్వ లావణి పట్టా భూములకు కూడా రైతు రుణాలను సొసైటీలో అందించే విధంగా చూడాలని సర్వసభ్య సమావేశంలో రైతులు కోరారు. సొసైటీకి సంబంధించిన విధివిధానాలను సక్రమంగా అమలు పరిచే విధంగా చర్యలు చేపట్టాలని తీర్మాణించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్ దబ్బెట స్వామి, డైరెక్టర్‌లు చీమల సత్యం, జక్కుల అజయ్ కుమార్, ఐలి రాజబాబు, మారపాక రాజేశ్వరి, అయిత కృష్ణవేణి, బాసాని హిమాకర్, వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బండి రమేష్, దంద్రు రాజయ్య, రైతులు రమేష్ రెడ్డి, సుధాకర్, సడవలి, సమ్మయ్య, పురుషోత్తం, రాజయ్య, మల్లయ్య, సొసైటీ సిఇఓ సతీష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాలను సందర్శించిన ఏడిఏ శ్రీపాల్



మహాముత్తారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో గల వరి పంట పొలాలను వ్యవసాయ శాఖ మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. ప్రస్తుత వాతావరణ దృష్ట్యా వరిలో ప్రధానంగా ఆకుచుట్టు పురుగు, బ్యాక్టీరియా ఎండకు తెగులు, మొగి పురుగు ఉధృతిని గమనించారు. ఆకుచుట్టు పురుగు, మొగిపురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2గ్రాములు లేదా(కొరజన్) క్లోరాత్రనిలిప్రోలన 0.33ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. అలాగే బాక్టీరియా ఎండకు తెగులు వలన వరి ఆకుల అంచులు ఎర్రబడుతున్నాయని, దీని నివారణకు ప్లాంటామైసిన్ 80గ్రాములు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 600గ్రాములు కలిపి ఒక ఎకరకు పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శివకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం యొక్క కాలపరిమితి మార్చి 29తో ముగియనున్న నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 24-మంథని నియోజకవర్గంలోని కాటారం మండలంకు సంబంధించిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభం అయ్యిందని కాటారం తహశల్దార్ ఎ.నాగరాజు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇట్టి ఓటర్ల నమోదు ప్రక్రియ ఈనెల 6వ తేదీతో ముగియనున్నట్లు తెలిపారు. కావున అర్హులైన ఉపాధ్యాయులు, పట్టభద్రులు అందరూ తమ ఓటు హక్కును షెడ్యూల్ ప్రకారం నమోదు చేసుకోవాలని కోరారు. నమోదు ప్రక్రియ ప్రారంభం సెప్టెంబర్ 30, నమోదుకు చివరి తేదీ ఈనెల 6వ తేదీ, ముసాయిదా ఓటరు జాబితా నవంబర్ 23, జాబితాపై అభ్యంతరాల స్వీకరణ నవంబర్ 23నుండి డిసెంబర్ 9వరకు, ఓటరు తుది జాబితా ప్రచురణ డిసెంబర్ 30న అని తెలిపారు. దరఖాస్తులను నమోదు చేసుకొనుటకు ఆన్‌లైన్ యొక్క సంబంధిత వెబ్‌సైట్‌ను పరిశీలించాలని తహశీల్దార్ నాగరాజు కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి లక్ష్యం

త్రిపురారం,30సెప్టెంబర్,ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమమని,ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జ్ ఎంపిడివో విజయకుమారి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో వివిద సమస్యల గురించి పలు గ్రామాలకు సంబందించిన ఆర్జీదారులు తమ ధరఖాస్తులను సమర్పించారు.వాటిని శాఖలవారిగా విభజిం,నిర్ధేశిత సమయంలోగా వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేస్తారని తెలిపారు.పారదర్శకంగా నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో ఆర్జీదారుల సమస్యల పరిష్కారం సాధ్యాసాధ్యాలపై సమాచారం ఇస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపివో నారాబత్తోజు సుధీర్ కుమార్, ఎపిఎం ఎస్.అశోక్‌కుమార్,పంచాయతీ కార్యదర్శులు కోడిరెక్క రాజేందర్, ఎస్‌కె జాఫర్, జల్లా ఉపేందర్,మహమ్మద్ అజ్మత్, ఆదాసు శ్రీనివాస్, మంగమ్మ, రాధిక, అరుణ,గజ్జల అనిత, అవినాష్, సతీష్‌రెడ్డి, శివ,నవీన్,తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యంపై శ్రద్ధవహించాలి...డాక్టర్ శంకర్

త్రిపురారం,30సెప్టెంబర్,ప్రభాతవార్త:

పారిశుధ్య కార్మికులు తమ విధినిర్వహణలో తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధవహించాలని మండల వైద్యాధికారి డా.ఆర్.శంకర్ అన్నారు. సోమవారం స్థానిక పిహెచ్‌సిలో స్వఛ్చతా హీ సేవ 2024 పక్షత్సవాల సందర్భంగా వచ్చేనెల 2 వరకు నిర్వహించనున్న పారిశుధ్య కార్మికుల వైద్య పరీక్షల్లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని 22 గ్రామ పంచాయతీల్లోని పారిశుధ్య కార్మికులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వైద్య పరీక్షల్లో పారిశుధ్య కార్మికులు వ్యక్తిగత హెల్త్ ప్రొఫైల్‌ను అనుసరించి అవసరమైన వైద్య సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ మాతంగి వెంకటయ్య,సూపర్వైజర్ కమలమ్మ, వైద్యారోగ్య సిబ్బంది పుట్టా గోపాల్‌రెడ్డి,యాదమ్మ,ల్యాబ్ టెక్నీషియన్ వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పోలీసు స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన పోలీసు కమిషనర్



బోనకల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. సోమవారం బోనకల్ పోలీసు స్టేషన్ పనితీరును పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో రోల్ క్లారిటీ ఉండాలని, పోలీసు స్టేషన్లకు వచ్చే ఆర్జీల విచారణ కోసం అప్పగించే బాధ్యతలను సెక్టార్ పోలీసు అధికారులు సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తాత్సరం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. చట్టవ్యతిరేక కార్యాకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీసు పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీసు స్టేషన్‌కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను పరిశీలించారు.

## కొత్త ఇంటి నెంబర్లు నమోదు చేయాలని అఖిలపక్షం వినతి



బోనకల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

బోనకల్ గ్రామంలో12 వార్డులు ఉన్నాయని, ఓటర్ లిస్టులో ఇంటి నెంబర్లు పాతవి అని, వాటి స్థానంలో కొత్త ఇంటినెంబర్లు నమోదు చేయాలని బోనకల్ గ్రామ అఖిల పక్షం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎండిఓ వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రీ, గిర్దావర్ లక్ష్మణ్‌లకు అందజేశారు.

బోనకల్ గ్రామ ఓటర్ లిస్టులోని ఓటర్ల పేర్లు, ఇండ్ల సీరియల్ ప్రకారం ఒకక్రమ పద్ధతిలో కాకుండా అస్తవ్యస్తంగా ఉండడం వల్ల ఎన్నిక సమయంలో అఖిల పక్ష నాయకులకు, ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి ఓటర్లను గుర్తించడంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని 12 వార్డుల్లో గ్రామం విసిరేసినట్టుగా ఉందని పేర్కొన్నారు. ఇపుడు ఉన్న ఓటరు లిస్టులో ఇంటి నెంబర్లు పాతవాటి స్థానంలో కొత్త నెంబర్లు నమోదు చేయాలని విన్నవించారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి ఓటరు లిస్టు తయారు చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో బోనకల్ గ్రామ సిపిఎం శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, మండల కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, పార్టీ నాయకులు వైస్ ఎంపిపి గుగులోత్ రమేష్, బిజెపి నాయకులు గుగులోత్ నాగేశ్వరరావు, టిఆర్ఎస్ గ్రామకార్యదర్శి తెళ్లూరి రమేష్ ఉన్నారు.

# గంజాయి రవాణాపై ఉక్కుపాదం

**- రూ.34.50 లక్షల గంజాయి పట్టివేత**



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం బృందం ఆధ్వర్యంలో సోమవారం భద్రాచలం పట్టణంలోని అన్ని కేంద్రాలలో విస్తృత తనిఖీలు చేపట్టగా ఆర్‌టీఐ చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో అనుమానస్పదంగా కనిపించిన ఒక మారుతీ సుజూకీ కారును ఆపి తనిఖీ చేయగా అందులో నిషేధిత గంజాయి ఉండడాన్ని గమనించారు. వెంటనే కారును అదుపులోకి తీసుకుని స్థానిక ఎక్సైజ్ కార్యాలయానికి తరలించి విచారించారు. ఈ సందర్భంగా ఏఈఎస్ తిరుపతి మాట్లాడుతూ .. మొత్తం ఐదు తెల్లని బస్తాలలో 138 కేజీల ఎండు గంజాయి లభించిందని, డ్రైవర్‌ను విచారించగా జూనబాద్‌కు చెందిన మహ్మద్‌ఫరీద్ అని, ఇతను ఒడిస్సాలోని మల్కాన్‌గిరి నుంచి హైద్రాబాద్‌కు గంజాయిని తరలిస్తున్నట్లు తెలిపాడని, ముంబైకు చెందిన మహ్మద్ యూసుఫ్‌సహీద్‌ఖాన్ అనే వ్యక్తి మహ్మద్ ఫరీద్‌ను ఒడిస్సాకు పంపి ఈ గంజాయి రూ.2,20,000లకు కొనుగోలు చేసి ముంబైకు తరలిస్తున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.34,50వేలు ఉంటుందని, కారు విలువ రూ.3లక్షలు, సెల్‌ఫోన్‌ను కూడా సీజ్ చేసామని దీని విలువ రూ.10వేలు, మొత్తంగా రూ.37,60వేల విలువ సొత్తును స్వాధీనం చేసుకోవడం తెలియజేశారు. మహ్మద్ యూసుఫ్ సహీద్‌ఖాన్‌పై ఇది వరకే 5 కేసులు నమోదు అయ్యాయని, డ్రైవర్‌కు ఈ పని అప్పజెప్పి కర్ణాటక బార్డర్‌లోని హుమ్నాబాద్ దగ్గర అప్పగించేలా కిరాయి మాట్లాడినట్లు తెలిపారు. ఈ క్రమంలో పట్టుబడినట్లు తెలిపారు.

గంజాయి నిర్మూలన రాష్ట్రంగా తయారు చేసే క్రమంలో ఎక్సైజ్ కమీషనర్ శ్రీదర్, ఎక్సైజ్ డైరెక్టర్ కమలాహాసన్‌రెడ్డిలు భద్రాచలంలో ఆరు రోజులు స్పెషన్ డ్రైవ్ చేపట్టడం జరిగిందని, భద్రాచలం పాయింట్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈఎస్ ఇంచార్జ్‌గా రెండు బృందాలు పనిచేయగా ఈ ఆరు రోజుల కాలంలో మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇందులో 30 మందిని అరెస్టు చేసి, మొత్తం 228 గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, అలాగే 3కార్లు, 12 ద్విచక్రవాహనాలు, 28 మొబైల్స్‌ను స్వాదీనం చేసుకున్నామని, వీటి విలువ మొత్తంగా రూ.71,80వేల సొత్తును రికవరీ చేశామని అన్నారు. ఈ దాడులు జిల్లా ఉన్నతాధికారులైన డీసీ జనార్ధన్‌రెడ్డి, ఏసీ గణేష్ సూచనల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు శ్రీనివాస్, రమేష్, స్థానిక సీఐ రహిమున్నీసాభేగం, చెక్‌పోస్టు సీఐలను సమన్వయం చేసుకుని నిర్వహించామని తెలిపారు. సోమవారం నిర్వహించిన దాడుల్లో సీఐ సీ.హెచ్.శ్రీనివాస్, హెడ్‌కానిస్టేబుల్ ఖరీం,బాలు, కానిస్టేబుల్ సుధీర్, వెంకట్, హరిష్, హనుమంతరావు, విజయకుమారిలు పాల్గొన్నారు.

## దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తాం



**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
ఉద్యోగాలకు సంబంధించిన ధరఖాస్తులను గిరిజన దర్బార్‌లో అర్జీదారులు ఇవ్వకూడదని, జీవనోపాది పెంపొందించుకోవడానికి స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన ధరఖాస్తులను మాత్రమే గిరిజనులు అర్జీలు పెట్టుకోవాలని భద్రాచలం ఐటిడిఏ పీవో బీ.రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి అర్జీలను ఆయన స్వీకరించి తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబందిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో ఏపీవో (జనరల్) డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఆర్‌సీవో గురుకులం నాగార్జునరావు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్‌డీసీ రవీంద్రనాథ్, డీటీఆర్‌వోఎఫ్‌ఆర్ శ్రీనివాస్, ఏడీ అగ్రికల్చర్ భాస్కర్, హెచ్‌ఎన్‌టీసీ ఉదయ్‌కుమార్, పీవీటీజీ అదికారి నరేష్, ఏసీఎంవో రమణయ్య, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, ఐటిడిఏలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు చలపతిరావు, మమత, ముదిరాజ్, లింగానాయక్, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రైతు దీక్షలో పాల్గొన్న పొంగులేటి సుధాకర్‌రెడ్డి

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**
రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో తలపెట్టిన రైతుదీక్షలో పాల్గొన్న భారతీయ జనతాపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహ్ పొంగులేటి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు, కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకుండా మీనమేషాలు లెక్కబెడుతూ కాలం వెళ్లదీస్తున్నారని ఇటీవల సంభవించిన ఆకాల వర్షాలు వల్ల సంభవించిన వరదలకు ఖమ్మం జిల్లా రైతాంగంకు తీవ్ర నష్టం వాటిల్లిందని వారిని ఆదుకోవడంలో జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు వైఫల్యం చెందారని ఇల్లు, సామానులు కోల్పోయిన నిరుపేదలకు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నష్టపరిహార అందలేదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయ్యడం లేదని ఆరోపించారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పాలేరు అసెంబ్లీ అభ్యర్థి నున్నా రవికుమార్, మధిర అసెంబ్లీ అభ్యర్థి ఎస్సిమోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయరాజు కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నున్నా రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల వ్యతిరేక పాలన కొనసాగుతుందని ఆయన ఆరోపించారు.

## రాష్ట్రీయ రహదారికి మరమ్మతులు



**-వార్త ఎఫెక్ట్**
**-హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు**
**-పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలి డిమాండ్**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**
బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని మిల్లు సెంటర్ నుంచి, మొరంపల్లి బంజర్ నుంచి సారపాక వరకు గల రాష్ట్రీయ రహదారి అడుగుకో గుంత పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మండల కేంద్రంలో 68వ ఎస్‌ఎఫ్‌జోనల్ స్థాయి క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఆర్‌అండ్ బీ డీఈతో రహదారుల మరమ్మత్తులను చేయాలని ఆదేశించడం జరిగిందని, రెండు రోజుల్లో మరమ్మత్తులను పూర్తి చేస్తారని తెలిపారు. అయినా కూడా ఎమ్మెల్యే చెప్పిన వారం రోజులకు కూడా ఆర్‌అండ్ బీ అధికారులు స్పందించకపోవడంతో ఈ నెల 29వ తేదీన "రాష్ట్రీయ రహదారులకు మరమ్మత్తులు ఎన్నడో" అనే కథనం వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం విధితమే. కాగా ఈ కథనం మండలంలో తీవ్ర చర్చనీయాంశం అయ్యింది. ఈ విషయంపై స్పందించిన ఆర్ అండ్ బీ అధికారులు ఆదివారం మరమ్మత్తులకు కావాల్సిన మెటీరియల్‌ను తోలగా, సోమవారం గుంతలను పూడ్చారు. దీంతో వాహనదారులు, స్థానిక ప్రజలు వార్తకు అభినందనలు తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖ అధికారులు పూర్తి స్థాయి మరమ్మతులు చేపట్టాలని కోరారు.

## జీసీసీ డీఎంగా బాధ్యతలు చేపట్టిన సమ్మయ్య

**భద్రాచలం, ప్రభాతవార్త :**



భద్రాచలం ఐటిడిఏ గిరిజన సహకార సంస్థ డివిజనల్ మేనేజర్‌గా పొడిపే సమ్మయ్య సోమవారం బాధ్యతలను స్వీకరించారు. నర్సంపేట జీసీసీ కార్యాలయంలో సీనియర్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ భద్రాచలం డీఎం జీసీసీ డీఎం దావీద్ పదవి విరమణ పొందుతున్న తరుణంలో జీఎం జీసీసీ హైద్రాబాద్ ఆదేశాల మేరకు సమ్మయ్య బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ .. 1990వ సంవత్సరం ఆగష్టులో వెంకటాపురం బ్రాంచ్‌లో మేనేజర్‌గా ఉద్యోగంలో చేరానని, 1995లో జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది హైద్రాబాద్‌లో పనిచేస్తూ తిరిగి వెంకటాపురంలో సీసీపీఏగా విదులు నిర్వహించానని, 2008 సంవత్సరంలో సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందానని, 2014లో డివిజన్ మేనేజర్‌గా విధులు నిర్వహించానని, 2021 సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జూనియర్ మేనేజర్‌గా నర్సంపేటకు బదిలీపై వెళ్ళి విధులు నిర్వహించానని, 15 మార్చి 2024లో సీనియర్ మేనేజర్‌గా పదోన్నతి పొంది సోమవారం ఈ బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. నా యొకన విధి నిర్వహణను బాధ్యతగా గిరిజనుల సంక్షేమం కోసం సాయశక్తులా కృషి చేస్తానని, అందుకు జీసీసీ మేనేజర్‌లు, సిబ్బంది తనకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా డీఎం జీసీసీగా బాధ్యతలు చేపట్టిన సమ్మయ్యను జీసీసీ మేనేజర్లు, సిబ్బంది శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే డా.తెల్లం వైద్యనిరతి



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ప్రజాప్రతినిధిగా పాలనలో తన మార్క్‌ను చూపిస్తూ అదేవిధంగా వైద్యరంగంలో సైతం తనదైన పాత్ర వహిస్తున్నారు. ఈ తరుణంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం జగ్గవరం గ్రామానికి చెందిన 51 సంవత్సరాలు కలిగిన కుంజా రత్తమ్మ కడుపునొప్పితో బాధపడుతూ స్థానిక నిఖిత ఆసుపత్రిలో చేరగా వైద్యులు స్కానింగ్ చేసి నీటిగడ్డలు ఉన్నాయని గుర్తించారు. వెంటనే డా.తెల్లంకు విషయం తెలియజేయగా ఆపరేషన్ చేసి 15 కేజీల నీటి గడ్డలను గంటన్నర సమయంకేటాయించి ప్రాణానికి ఎటువంటి ప్రమాదం జరగకుండా వాటిని బయటకు తీశారు. వెంటనే స్పందించి ఆపరేషన్ చేసి కణితి తొలగించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు, హస్పిటల్ సిబ్బందికి రత్నమ్మ కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి







**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, అదనపు కలెక్టర్లు డా.పి.శ్రీజ, డి.మధుసూదన్‌నాయక్, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వోః ఎం.రాజేశ్వరిలతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశిస్తూ, సంబంధిత అధికారులకు ఫార్వార్డ్ చేశారు. తిరుమలాయపాలెం మండలం మేడిదపల్లి రెవిన్యూ గ్రామానికి చెందిన ముదిరెడ్డి నర్సిరెడ్డి ఎస్సారెస్పీ ఓల్డ్ కెనాల్ డిబిఎం 60.25ఆర్ క్రింద 32కుంటల భూమి కోల్పోయానని దానికి నష్టపరిహారం అందలేదని ఆ భూమి రైతుబంధు డబ్బులు కూడా రాలేదని, నష్టపరిహారం రైతుబందు డబ్బులు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా భూ సేకరణ విభాగానికి రాస్తూ సమస్యను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి.నాగరాజు మార్చి 4న పంచాయితీ కార్యదర్శిగా పోస్ట్ ఇస్తామని జిల్లా పంచాయితీ అధికారి కార్యాలయ నుంచి ఒరిజినల్ సర్టిఫికెట్ ధృవీకరణ చేశారని ఇప్పటివరకు పోస్టింగ్ ఇవ్వలేదని, ప్రస్తుతం కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి, వి.ఎం.బంజర మండలాల్లో ఖాళీగా ఉన్న పోస్టుకు అవకాశ కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు. కామేపల్లి మండల ముచ్చర్ల రెవెన్యూ సాతానిగూడెం గ్రామానికి చెందిన డి.మంగతాయమ్మ సర్వేనెంబర్ 520లో తన 9గుంటల భూమిని వై.వెంకటనారాయణ ఆక్రమించారని, రెవిన్యూ రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహశీల్దార్‌కు రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మంనగరం శ్రీనగర్ కాలనీకి చెందిన కోట సుమ తాను బిఎస్సీ, పిజిడిసిఏ, ఇంగ్లీష్, తెలుగు లోయర్, హయ్యర్, టైపింగ్, విద్యార్హత కలిగి ఉన్నానని, తనకు చెవిటి, మూగ బ్యాక్‌లాగ్ పోస్టులలో ప్రభుత్వం ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి స్థలం వివాదంలో వృద్ధురాలిపై దాడి

**- రిజిస్ట్రేషన్ చేయమని అడిగినందుకు గాయపరిచారు**

**- మోసానికి పాల్పడ్డ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు**

**- ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకున్న మహిళ**

**- ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్ పై కేసు నమోదు**



**రఘునాథపాలెం సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :** ఇంటి స్థలం వివాదంలో వృద్ధురాలిపై దాడికిగురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకున్న మహిళ తనకి జరిగని అన్యాయంపై లిఖిత పూర్వకంగా పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామానికి చెందిన రియల్ఎస్టేట్ వ్యాపారి బోయినపల్లి లక్ష్మీనారాయణ సదరు మహిళ ఇంటికి వెళ్లి 200 గజాల విస్తీర్ణ కలిగిన ప్లాటును ఆమెకు చూపించి రూ10,50,000 మాట్లాడుకోవడం జరిగింది. ఈ ప్లాటుకు ఫోన్‌పే అకౌంట్ ద్వారా రూ.7 లక్షల రూపాయలను చెల్లించినందున లక్ష్మీనారాయణ అగ్రిమెంట్ వ్రాసి ఇవ్వడం జరిగింది. ఖమ్మం నగరంలోని విడిఓస్ కాలనీలో నివసిస్తున్న కొమ్మినేని విజయలక్ష్మీ అనే బాధితురాలు తన గోడును పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొంటూ న్యాయం చేయమని ఆశ్రయించింది. మిగిలిన రూ.3 లక్షల 50వేలు చెక్కును ఆమె మనవడైన సాయి పేరున ఇచ్చారు. వెరసి మొత్తం రూ.10,50,000 చెల్లించడం జరిగింది. అనంతరం రిజిస్ట్రేషన్ చేయమని పలుమార్లు అడిగినప్పటికీ రేపుమాపు అంటూ వాయిదాలు పెట్టాడు. సెప్టెంబర్ 16వ తేదీన అతను రాసి ఇచ్చిన ఒరిజనల్ అగ్రిమెంట్ తీసుకొని పాపటపల్లిలోని లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లడం జరిగింది. ఆమె ఇంట్లోకి వెళ్లగానే లక్ష్మీనారాయణ భార్య శైలజ, అన్న వెంకటేశ్వర్లు, వదిన నాగమణిలతో కలిసి బాధిత మహిళ వద్ద ఉన్న ఒరిజనల్ అగ్రిమెంటు చూసి ఇస్తామని చెప్పి తీసుకొని బలవంతంగా నీకెటువంటి డబ్బులు చెల్లించేదిలేదు, నీకు అగ్రిమెంట్ లేదు, నీ దిక్కున్న చోట చెప్పుకో అని బెదిరించారు. ఇదేమిటి అని అడిగిన విజయలక్ష్మీని మా ఇంటికి ఎందుకు వచ్చావని లక్ష్మీనారాయణ కుటుంబసభ్యులు అందరూ కలిసి ఎక్కడబడితే అక్కడ విచక్షణారహితంగా కొట్టడంతో స్పృహ లేకుండా పడిపోయింది.ఆ తరువాత ఈడ్చుకుంటూ వెళ్లి వారి ఇంట్లో ఒక మూలన పడేసి సాయంత్రం వరకు దాహం దాహంఅని అరుస్తుండగా కారు డ్రైవరు వచ్చి చూసి ఆమె చచ్చిపోయేలా ఉందని చెప్పడంతో వెంటనే ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లారు. డాక్టర్లు పరిశీలించి కండీషన్ సీరియస్ గా ఉందని చేర్చుకోకపోవడంతో సమీపంలో మరో ఆసుపత్రి కి తరలించి చికిత్స పొందారు. మోసపూరితంగా ఒరిజినల్ అగ్రిమెంట్ తీసుకొని నన్ను తిట్టి, కొట్టి మానసిక ఇబ్బందులకు గురి చేసిన, లక్ష్మీనారాయణ, శైలజ, వెంకటేశ్వర్లు, నాగమణిల నుండి తనకు ప్రాణ హానీ ఉందని చట్ట పరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆసుపత్రిలో కోలుకున్న అనంతరం తిరిగి ఇంటికి చేరుకున్న ఆమె మాట్లాడుతూ సంబంధిత వ్యక్తులపై చర్యలుతీసుకొని న్యాయం చేయాలని ప్రాదేయపడింది. ఇదిలావుండగా విజయలక్ష్మీ ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు మాజీ ఆత్మకమిటీ ఛైర్మన్ బోయినపల్లి లక్ష్మీనారాయణ,, భార్య శైలజ, అన్న వెంకటేశ్వర్లు, వదిన నాగమణి దాడిచేసిన ఘటన తీరుతెన్నులను కేసును స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సోమవారం రఘునాథపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉస్మాన్‌షరీఫ్ తెలిపారు




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్



## ధాన్యం సేకరణ ప్రక్రియను సమగ్ర ప్రణాళికతో చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 – ప్రభాతవార్త:** వానాకాలపు పంట కొనుగోలుపై సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐడీవోసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పౌర సరఫరాలు, సహకార శాఖ, డీఆర్‌డీఏ, మార్కెటింగ్, జీసీసీ, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వానాకాలం ధాన్యం కొనుగోలుకు ముందస్తుగా కార్యాచరణ రూపొందించుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పంట సాగు చేసిన రైతులు ఏ దశలోనూ ఇబ్బందులకు గురికాకుండా పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ చేయాలన్నారు. తరుగు, కడ్తా పేరుతో రైతులు నష్టపోకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకొచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జిల్లాలో సాగవుతున్న వరి పంట రకాలను నిర్దేశ ప్రొఫార్మాలో నమోదు చేయాలని తెలిపారు. రైస్ మిల్లర్లు సీఎంఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాద్, జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి రుక్మిణి, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, వ్యవసాయశాఖ అధికారి బాబురావు, రవాణాధికారి సదానందంలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 – ప్రభాతవార్త:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ధరఖాస్తులు స్వీకరించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వచ్చిన ప్రతీ ధరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేసి పరిష్కారం అవుతుందా లేదా, కాని యెడల కారణాలు తెలియజేస్తూ ధరఖాస్తు దారునికి సమాచారం ఇవ్వాలన్నారు., ధరఖాస్తులు పెండింగ్‌లో ఉంచితే సహించేది లేదని హెచ్చరించారు., అధికారులు పరిష్కారం చేయకుండా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. డీఆర్‌డీఓ విద్యాచందన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జోనల్‌స్థాయి క్రీడల్లో రాణించిన ఎక్స్‌లెంట్ విద్యార్థులు



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 : మణుగూరు ఎక్స్‌లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు భద్రాద్రి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన జోనల్‌స్థాయి క్రీడల్లో రాణించి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల యాజమాన్యం సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా అండర్ 14 విభాగంలో కబడ్డీ, ఖోఖో క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు ఖాదర్, యూసఫ్, యాకూబ్‌షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలు సర్వీసులను పునరుద్ధరించాలి మణుగూరు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు ఏఐటీయూసీ నాయకుల వినతి



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 : మణుగూరు రైల్వే స్టేషన్ నుంచి రద్దు చేసిన రైలు సర్వీసులన్నింటిని పునరుద్ధరించాలని, సింగరేణి, విజయవాడ ప్యాసింజర్ ట్రైన్లను మణుగూరు వరకు పొడిగించాలని కోరుతూ సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు మణుగూరు రైల్వే స్టేషన్‌మాస్టర్ శుభోద్ ద్వారా విన్నవించినట్లు ఏరియా ఏఐటీయూసీ నాయకులు సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ మల్లెల రామనర్సయ్య, ఆఫీస్ బేరర్స్ ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, ఆకులపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లాభాల వాటాలో కార్మికుల శ్రమ దోపిడీ సరికాదు - టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 :



సింగరేణి లాభాలవాటా చెల్లింపులో కార్మికుల శ్రమదోపిడీ సరికాదని టీబీజీకేఎస్ మణుగూరు ఏరియా బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌ను కలిసి లాభాల వాటా చెల్లింపుల్లో శ్రమకు తగిన ఫలితం ప్రతి కార్మికునికి అందించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా టీబీజీకేఎస్ నాయకులు బంగారి పవన్, మస్తాన్, చింతచెట్టు ముకేష్, పద్దం శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, వినయ్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికులకు పీఎల్ఆర్ బోనస్ చెల్లించాలి




మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 : సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణాతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా పర్ఫామెన్స్ లింక్డ్ రివార్డు(పీఎల్ఆర్) (దీపావళి)బోనస్ చెల్లించాలని గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్కే నాసర్‌పాషా డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లో కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులను కలిసి ఆయన మాట్లాడారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రిలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమను గుర్తించి లాభాల్లో వాటా చెల్లించినట్లుగానే పీఎల్ఆర్ బోనస్ చెల్లిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జాతీయ కార్మిక సంఘాలు స్పందించి కాంట్రాక్టు కార్మికులకు, ఓబీ వర్కర్లకు హైపవర్ వేతనాలు అమలయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా నాయకులు ఆంగోత్ మంగీలాల్, చల్లా కాంతారావు, దేవేందర్, సాదనపల్లి రవి, పెనుగొండ నాగార్జున, కృష్ణ, గౌరి, పద్మ, కృష్ణకుమారి, కిరణ్, మహేష్, ఉపేందర్, సాయి, కొండన్న, నరసింహారావు, లక్ష్మీనారాయణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాలో 63శాతం బొగ్గు ఉత్పత్తి నమోదు - ఏరియా జీఎం దుర్గం రామచందర్



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 : సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా సెప్టెంబర్ మాసంలో 63శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాలు నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ నెలలో మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 8,76,500 టన్నులకు గాను 5,53,678 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 63శాతం నమోదు చేశామన్నారు. అదేవిధంగా 5,59,157 టన్నుల బొగ్గును ఏరియా నుంచి రవాణా చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ నెలలో మణుగూరు ఏరియా ఓవర్‌బర్డెన్ లక్ష్యం 13లక్షల క్యూబిక్ మీటర్లకు గాను 9,74,000 క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఏరియాలో పదవీవిరమణ, మెడికల్ ఇన్‌వాలిడేషన్, మృతి చెందిన ఉద్యోగులకు సెప్టెంబర్ మాసంలో జరిగిన వివిధ చెల్లింపులను తెలియజేశారు. ఈ సమావేశంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, కేపీయూజీ పీవో వీరభద్రరావు, పీకేసీ పీవో టి.లక్ష్మీపతిగౌడ్, ఎంఎన్‌జీ ఓసీపీవో శ్రీనివాసచారి, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీవైసీఎంవో మేరీకుమారి, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, సెక్యూరిటీ ఆఫీసర్ కె.శ్రీనివాస్, పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పోషణ మహోత్సవంలో సామూహిక శ్రీమంతాలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 : మణుగూరు సెక్టార్‌లోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పోషణ మహోత్సవం కార్యక్రమంలో సూపర్వైజర్ జి.సుశీల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం గర్భిణీ స్త్రీలు మంచి ఆహారంతో పాటు పండ్లు, ఆకుకూరలు, పప్పుధాన్యాలు ఎక్కువగా తీసుకుంటే తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు




### మణుగూరు.పినపాక, కరకగూడెం

## మండలంలో ఎమ్మెల్యే పాయం విస్తృత పర్యటన



కరకగూడెం,ప్రభాతవార్త: కరకగూడెం మండల పర్యటనలో భాగంగా పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం చొప్పాల పంచాయితీ శ్రీరంగాపురం గ్రామంలో బీటీ రోడ్డుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తాటిగూడెం.కరకగూడెం,వట్టం వారిగుంపు,చిరుమళ్ల పంచాయతీలో నూతనంగా నిర్మించిన పంచాయితీ కార్యాలయాలను ప్రారంభించారు.2 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రాయం వెంకటేశ్వర్లు పారంభించారు.అనంతరం చిరుమళ్ల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల ఆహార పదార్థాలను పరిశీలించారు.మండల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు తహశీల్దార్ నాగప్రసాద్,ఎంపీడీ కుమార్,టిపిసిసి సభ్యులు చందా సంతోష్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్,నాయకులు,యర్రా సురేష్,జలగం కృష్ణ,పోలెబోయిన తిరుపతయ్య,శ్రీవాణి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ ఏఈ కావ్య బదిలీ

పినపాక, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇ.బయ్యారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఏఈగా విధులు నిర్వహించిన కావ్య సోమవారం బదిలీ అయ్యారు. గత రెండు సంత్సరాలుగా మండల విద్యుత్ శాఖ ఏఈగా పని చేసి బదిలీపై ఖమ్మం వెళ్లుతున్నట్టుగా ఆమె సోమవారం తెలిపారు. ఇన్ని రోజులు తాను విధులు నిర్వహించిన సందర్భంలో తనకు సహకరించిన సిబ్బందికి, మండల ప్రజలకు, రైతులకు, తోటి మండలాధికారులకు, మీడియా ప్రతినిధులకు ఏఈ కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఆమెకు వీడ్కోలు శుభాకంక్షలు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ సభ్యులకు అవార్డులు




మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30 : లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ 320 ఈ డిస్ట్రిక్ట్ ప్రధానోత్సవంలో భాగంగా మణుగూరు లయన్స్‌క్లబ్ సభ్యులు అవార్డులు అందుకున్నారు. సోమవారం పాల్వంచలో జరిగిన కార్యక్రమంలో మణుగూరు లయన్స్‌క్లబ్ సభ్యులు గాజుల పూర్ణచందర్‌రావు(బెస్ట్ కమిటీ ప్రెసిడెంట్), షేక్ మీరాహుస్సేన్(బెస్ట్ కమిటెడ్ సెక్రెటరీ), అడబాల నాగేశ్వరరావు(బెస్ట్‌కమిటెడ్ ట్రెజరర్)లు అవార్డులు అందుకున్నారు. ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సీహెచ్‌వి శివప్రసాద్, గవర్నర్ ఏరాల ప్రభాకర్‌రెడ్డిలు అవార్డులు అందజేశారు. అనంతరం మణుగూరు లయన్స్‌క్లబ్ సభ్యులు పిల్లారిశెట్టి హరిబాబు, కృష్ణమోహన్, కంచ చంద్రమోహన్, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, తారా ప్రసాద్‌లను అభినందించారు. మరిన్ని నిస్వార్థ సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆత్మసంతృప్తితో పాటు అభాగ్యుల హృదయాలను దోచుకోవాలని తెలిపారు.

# రూ.45లక్షల కొత్త రుణాలు రైతులకు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు

### కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్



**కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
రైతులకు రూ.45లక్షల కొత్త రుణాలను కామేపల్లి సొసైటీ ద్వారా పంపిణీ చేసేందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ స్పష్టం చేశారు.కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మహాజన సభ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సొసైటీ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు.సభలో ఆడిట్ రిపోర్ట్ ఆమోదం, మరణించిన వారి సభ్యుల వారసులకు వారసత్వ హక్కు కల్పించుట,అంచనా బడ్జెట్‌ను ఆమోదించటం జరిగిందన్నారు.ఈ సభలో సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య, పాలకవర్గ సభ్యులు తుమ్మలపల్లి వీరయ్య, దేవేండ్ల యాదగిరి, డి.వెంకటనర్సమ్మ, బట్టు పెంట్యా, భూక్యా జైత్రరామ్, హట్కర్‌లక్ష్మి, సకినాల పద్మ, రైతులు పాల్గొన్నారు.

## తాళ్ళగూడెం లో 3రోజులు భజనలు

**కామేపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
కామేపల్లి మండలం తాళ్ళగూడెం అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో 3రోజుల పాటు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు నిర్వహించనున్నటున్ల టీటీడీ ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి, భజన బృందం సభ్యులు నాగుబండి హన్మంతరావులు తెలిపారు.సోమవారం వారు మాట్లాడుతూ.... తాళ్ళగూడెం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళ, బుధ, గురు వారాల్లో సాయంత్రం 6.30 నుండి 7.30వరకు భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.

## బతుకమ్మ తెలంగాణ అస్థిత్వానికి నిదర్శనం

### -కాటారం కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత

### -కస్తూరిభాలో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ అద్దం పడుతుందని కాటారం కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. రంగు రంగుల పూలతో అందగా బతుకమ్మని పేర్చి అందరూ ఉయ్యాల పాటలతో బతుకమ్మ ఆడారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ..నేటి యువత బతుకమ్మ గూర్చి తెలుసుకోవాలని, బతుకమ్మలో ఉపయోగించే రంగు రంగుల పూలను అందంగా పేర్చినట్లుగా కష్టపడి ప్రతి విద్యార్థి తన జీవితాన్ని అందంగా నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చల్ల సునీతతో పాటు, ఉపాధ్యాయినీలు విజయ, సరిత, అరుణ, నళిని, కవిత, శిరీష, లక్ష్మి, మణిమాల, రాజమణి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# 'మొక్కల'కు దక్కిన అరుదైన గౌరవం

### - స్వయంగా దేశ ప్రధానీ నోట రాజశేఖర్ పేరు
### - సంబ్రమాశ్చర్యంలో మొక్కల రాజశేఖర్
### - పలువురు అభినందనల వెల్లువ






**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:**
ఎవరైనా ఏదైనా పని చేస్తే నలుగురికి తెలియాలి... నలుగురు మెచ్చుకోవాలి అని అందరిలో తామే గ్రేట్ అనిపించుకోవాలని చేస్తుంటారు. కానీ మనోడు మాత్రం 2020 నుంచి ఇప్పటి వరకు తనవంతు బాధ్యతగా మొక్కలు నాటుతూనే ఉన్నాడు. ఎవరు మెచ్చుకున్నా లేకున్నా.. ఎవరు మంచి అన్నా... ఇదేం పిచ్చి అని ఎగతాళి చేసినా.. తోటి ఉద్యోగులు, బంధుమిత్రులు అందరూ అప్పుడప్పుడు ఆయన ఆసక్తిని చూసి విసుక్కున్నా కానీ అతను మాత్రం పట్టువీడని విక్రమార్కుడిలా కదిలాడు. తాను చేసే పనిని ఎవరు మెచ్చుకున్న, మెచ్చుకోకపోయినా కానీ తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నాడు. ఈరోజు తాను నాటే మొక్క బవిష్యత్తులో అందరికీ ప్రాణవాయువును అందిస్తుందనే విశ్వాసంతో సుమారు 1500 మొక్కలు నాటాడు. నిన్న మొన్నటి వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు, లేదా తెలంగాణ రాష్ట్రం వరకు తెలిసిన కొట్టూరునుర్వి రాజశేఖర్ అలియాస్ మొక్కల రాజశేఖర్ పేరు ఇప్పుడు దేశమంతా విన్నది. స్వయంగా దేశ ప్రధాని తన నోట రాజశేఖర్ పేరు పలికి ప్రత్యేకంగా అభినందించడంతో ఆయన ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇంతకన్నా అరుదైన గౌరవం తనకు మరొకటి ఉండదని, ప్రధాని నోట నా పేరు పలకడం తన జన్మసార్ధకత అయిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, తెలిసిన వారు, పట్టణ ప్రముఖులు, అధికారులు, సహోద్యోగులు అందరూ రాజశేఖర్‌ను అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## జీఎం జక్కం రమేష్‌కు సన్మానం



**రుద్రంపూర్, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:**
సింగరేని కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో ప్రాజెక్టు ప్లానింగ్ ఆఫీస్‌లో జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తూ సోమవారం రోజున పదవీ విరమణ చేస్తున్న జక్కం రమేష్‌కు ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, నాయకులు సన్మానించారు. వారు గతంలో సీఎంవోఏఐ ప్రెసిడెంట్‌గా చేయడం జరిగింది. మణుగూరు, కొత్తగూడెం ఏరియాలో జీఎంగా విధులు నిర్వహించడం జరిగింది. రజాక్ మాట్లాడుతూ... ఏరియాలో జీఎంగా ఉన్న సందర్భంలో ఏరియాలోని సత్తుపల్లి ఓసీపీ కిస్టారం, ఓసీపీ డిపార్ట్‌మెంట్‌లలో ఉద్యోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రమోషన్‌కు సంబంధించిన విషయంలోనూ మాకు సహాయ సహకారాలు అందించడం జరిగింది. పదవి విరమణ పొందుతున్నందున ఆయనను సన్మానించి తన శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు, గౌస్, బుటిక రాజేశ్వరరావు, గోపి కుమారస్వామి, ఎండీ సత్తార్‌పాషా, సైమన్, బాలు, పాషా, నటరాజ్, బాలాజీ, పోశం శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ గుంతల పూడ్చివేత

**కాటారం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**
కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి పలు మిషన్ భగీరథ పైప్‌లైన్ పనుల్లో రోడ్డు దెబ్బతిన్న గుంతలలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ స్వంత ఖర్చులతో దగ్గరుండి గుంతలను పూడ్చి వేపించారు. ఈసందర్భంగా మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ సేవలను అభినందిస్తు కొనియాడారు. కార్యక్రమంలో కాటారం గ్రామ పంచాయతీ ప్రజలు, తదితరులు ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేద్దాం...



**టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:**
అమరవీరుల ఆశయాల సాధనకోసం కృషి చేద్దామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ అన్నారు. టేకులపల్లి మండలంలోని లచ్చగూడెం గ్రామంలో సీపీఎం మహసభను దొడ్డ సావిత్రి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ...మండలంలోని సాగు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని , నిర్వాసితులకు ఉపాధి, నష్టపరిహారం పునరావాసం కోసం గిరిజనుల హక్కుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించామని అన్నారు. ఈ పోరాటంలో పాల్గొని అమరులైన భట్టు పాపయ్య, గొగ్గెల భాస్కర్, పోలెబోయిన రామయ్యలకు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజీవి సీతారాం ఏచూరికి నివాళులు అర్పించారు. వారి ఆశయాల సాధన కృషి చేస్తామని అన్నారు. లచ్చగూడెం గ్రామ కార్యదర్శులుగా దొడ్డ సంపత్, పాయం సమ్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమీటి సభ్యులు కడుదుల వీరన్న, దొడ్డ కోటేశ్వరరావు, ఈసం చుక్కమ్మ, భట్టు సత్తెమ్మ, ముత్తయ్య, కోరం లక్ష్మి, పాల్గొన్నారు.

## నేషనల్ హైవే బాధితులు మంత్రి పొంగులేటికి వినతి



**టేకులపల్లి, ప్రభాతవార్త, సెప్టెంబర్ 30:**
టేకులపల్లి మండల కేంద్రంలో నేషనల్ పైవే ఎన్‌హెచ్ 930పీ ద్వారా రోడ్డు వెడల్పులో భాగంగా ఇండ్లు భూములు కోల్పోతుండడంతో సోమవారం తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం కలిశారు. హైవే బాధితులు తమకు న్యాయం చేయాలని,దరఖాస్తు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండల నాయకులు ఇస్లావత్ రెడ్యానాయక్, భద్రునాయక్, మూడ్ సంజయ్, గడ్డం మధురెడ్డి, మోకాళ్ళ పోషాలు, భూక్యా సర్దార్, కృష్ణార్జునరావు, వెంకన్న, వెంకటేశ్వర్లు, అలవాల శ్రీనివాస్, అంబాల మోహన్‌బాబు, రాజేశ్వరరావు పాల్గొన్నారు.



# సంఘాల సహకారం తప్పనిసరి-ఎంఇఓ

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**
మండల విద్యాభివృద్ధిలో విద్యాశాఖ అధికారులతో పాటు సంఘాల సహకారం కూడా తప్పనిసరిగా కావాలని మండల విద్యాశాఖ అధికారి పి ప్రసాదరావు కోరారు. సోమవారం స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధి మండల కేంద్రంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, క్రీడలు, ఉపాధ్యాయుల ఎన్నిక, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అన్ని కార్యక్రమాలపై సంఘాల సహకారంతో విద్యాభివృద్ధిని పటిష్ట పరిచేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా పలు



ఉపాధ్యాయ సంఘాలు చేసిన సూచనలను ఆయన పరిగణలోకి తీసుకున్నారు. అనంతరం నూతనంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నూతన ఎంఇఓను ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు



మడివి కృష్ణారావు, హలావత్ హరిబాబు, సిద్ధు, మాధవరెడ్డి, సున్నం నాగేశ్వరరావు, సీతారాములు, లక్ష్మినర్సు, పద్దం రాము తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ కమ్యునిటి హాల్‌కు స్థలం కేటాయించాలి

## జిల్లా కలెక్టర్, ఐటిడిఎ పిఓలకు జెఎసి వినతి

**దమ్మపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
మండల కేంద్రం దమ్మపేటలో ఆదివాసీ కమ్యునిటి హాల్‌కు స్థలం కేటాయంపు చేయాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో, భద్రాచలం ఐటిడిఎ పిఓకు ప్రజాదర్బార్ కార్యాలయంలో మండల ఆదివాసీ జెఎసి నాయకులు వినతిపత్రాలను అందజేశారు. ఈ మేరకు జెఎసి నాయకులు మాట్లాడుతూ దమ్మపేటలో ఆదివాసీ కమ్యునిటి హాల్ స్థలం కేటాయింపునకు చొరవ చూపాలని కోరారు.



జెఎసి వినతిపై సానుకూలంగా స్పందించిన ఐటిడిఎ పిఓ రాహుల్ తప్పకుండా దమ్మపేట మండల ఆదివాసీ కమ్యునిటి హాల్ స్థలం కేటాయింపు విషయంపై సంబంధిత అధికారులతో మాట్లాడి అనువైన స్థలం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జెఎసి నాయకులు కోర్స వెంకటేష్ దొర, గడ్డం వెంకటేశ్వరావు, బండారు



సూర్యనారాయణ, కాసిని వెంకటేశ్వరావు, కారం శ్రీరాములు, సోయం వీరభద్రం, మారేష్, కారం బొజ్జి, రామ్మూర్తి, వాసం పోలారావు, కట్టం ఎర్రప్ప, అప్పిరెడ్డి, వెంకనన , తంబల రవి, వెంకటేష్, వసంత్, శరత్, నాగేంద్ర, కాంతారావు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమొబైల్ షాప్‌పై బిగుస్తున్న ఉచ్చు

## దృష్టి సారించిన ఉన్నతాధికారులు

## వార్త కథనానికి స్పందన

**దమ్మపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
ప్రభుత్వానికి పన్ను ఎగవేత, వినియోగదారులకు శఠగోపం అనే శీర్షికన దమ్మపేట చెందిన ఆటోమొబైల్ దుకాణంపై ప్రచురించిన కథనానికి స్పందన లభించింది. సదరు ఆటోమొబైల్ షాప్ నిర్వహణపై పలు శాఖల ఉన్నతాధికారులు దృష్టి సారించారు. విషయానికి వస్తే దమ్మపేటకు చెందిన ఆటోమొబైల్ షాప్ దర్జాగా ద్వితీయ శ్రేణి వస్తువులను విక్రయిస్తూ వినియోగదారులను మోసగిస్తూ, ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా యదేశ్చగా అక్రమ వ్యాపారం చేయడం, బాధితులు పలువురు బహిరంగంగా తాము నష్టపోయిన అంశాలను ప్రభాతవార్త ప్రముఖంగా సోమవారం వెలువడిన కథనంలో




పాఠకులకు తెలియజేయడం జరిగింది. అయితే ఈ విషయంపై స్పందించిన సేల్‌టాక్స్, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, ఇన్‌కమ్ టాక్స్, జిఎస్‌టి అధికారులు సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడం జరిగింది. సదరు దుకాణ దారుడిపై పలువురు వినియోగదారులు ఫిర్యాదులు చేయడం జరిగిందని దీనిపై సంబంధిత శాఖల ద్వారా వివరాలు సేకరించి తదుపురి చర్యలు తీసుకోవడం జరుగుతందని తెలిపారు. గతంలో ఈ దుకాణంపై అవినీతి ఆరోపణలు రావడంతో సీజ్ చేయడం జరిగింది మరలా ఇతను లైసెన్స్ పొంది యదావిధిగా వినియోగదారులకు నాసిరకం స్పేర్‌పార్ట్‌లను విక్రయించడంతో పాటు బిల్లులు ఇవ్వక పోవడం, జిఎస్‌టి సరాసరి నామమాత్రంగా చెల్లించడం తదితర విషయాలపై ఉన్నతాదికారులు దృష్టి సారించడమే కాకుండా ఈ దుకాణంపై దమ్మపేట మండలంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న మండల స్థాయి అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఈ ఆదేశాలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ బాధ్యతలను స్థానిక మండల అధికారులకు పూరి_గా అప్పజెప్పినట్లు జిఎస్‌టి టాస్క్‌ఫోర్స్ ఎస్పీ స్థాయి అధికారి సోమవారం ప్రభాతవార్తకు వెల్లడించారు. ఆటోమొబైల్ షాప్ నిర్వహణపై పలు శాఖల అధికారులు కొనుగోళ్ళు, విక్రయాలు, బిల్లులు తదితర అంశాలపై దృష్టి సారించే పనిలో పడగా దుకాణ దారుడిపై మెల్లగా ఉచ్చుబిగిసుకుంటుంది.

# డిఎస్సీ ఫలితాల్లో జిల్లా ఫస్ట్ ర్యాంక్ సాధించిన రవిబాబు

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:**



తాజాగా విడుదల కాబడిన 2024 డిఎస్సీ ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ విభాగంలో మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కురివేటి రవిబాబు జిల్లా ప్రధమ ర్యాంక్ సాధించారు. రవిబాబు అశ్వారావుపేటలోని బిసి బాలుర గురుకుల పాఠశాలలో టిజిటి ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. మరలా డిఎస్సీలో జిల్లా మొదటి ర్యాంక్ సాదించినందుకు పాఠశాల యాజమాన్యం, సహచరులు, తదితరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధ్యాయ అవార్డు ప్రధానోత్సవం

**మోతె,30సెప్టెంబర్,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మామిళ్లగూడెం శ్రీ వెంకటేశ్వర విద్యానిలయంలో ఈ విద్యాసంవత్సరంలో ఉత్తమ ఉపాద్యాయురాలగా ఎంపికైన సయ్యద్ ఫాతిమా సందానిని సోమవారం పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించిన నగదు పారితోషికాన్ని అందజేశారు. యేటా ఈ ఉత్తమ ఉపాద్యాయ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యాసంస్థకు అత్యుత్తమ సేవ చేసిన ఒక సీనియర్ ఉపాద్యాయుడు లేదా ఉపాద్యాయురాలిని ఓటింగ్ ప్రక్రియలో ఎంపిక చేసి వారిని ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థికి కొంత వేతనాన్ని బోనస్‌గా పెంచడం జరుగుతుంది. ఉపాద్యాయులకు వారి సేవలకు గాను గుర్తింపు ఇచ్చే విదంగా ఉండటానికి ఈ అవార్డులకు శ్రీకారం చుట్టినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

# పొంగులేటి నివాసాల్లో ఈడి దాడులు రాజకీయ కక్ష సాధింపులో భాగమే

**దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్,30,ప్రభాతవార్త**



;మంత్రి పొంగులేటి శ్రీనివస్ రెడ్డి ఇంటిపై ఈడి దాడులు రాజకీయ కక్ష పూరితమైన చర్యలో భాగమేనని మండల కాంగ్రెస్ నాయకులు గుర్రం మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శీనన్న ప్రజాదరణ చూడలేక బిజెపి కక్ష సాదింపులకు దిగుతుందని ఇటు వంటి దాడులు శీనన్నను గాని ఆయన వెనుక ఉన్నా ప్రజా సైన్యన్ని బయపెట్టలేవన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున ఆదరణ చూసి ఓర్వలేక తమ నాయకులను భయపెట్టడానికి ఈడి,సిబిఐ లను బిజెపి వాడుకుంటుందని అందోళన వ్యక్తం చేశారు. వచ్చే పంచాయతీ ఎన్నికలలో ప్రజలు గట్టిగా బుద్ది చేప్పటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు పాల్గోన్నారు.

# బిసి గురుకులంలో బతుకమ్మ వేడుకలు



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
మండల కేంద్రం అశ్వారావుపేటలో గల మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల పాఠశాలలో సోమవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు, జీవన విధానానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలపై ప్రిన్సిపాల్ నిరోష విద్యార్థినిలకు వివరించారు. తెలంగాణ ఆడ బిడ్డలు 9రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఎంతో సంబరంగా బతుకమ్మ పండుగలు జరుపుకోవడం జరిగుతుందని అన్నారు. పలువురు విద్యార్థినిలు పూలతో తయారు చేసిన బతుకమ్మలను ప్రదర్శించి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**దమ్మపేట, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
మనకు అందుబాటులో ఉండే పోషక విలువలను తరచూ తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని దమ్మపేట ఐసిడిఎస్ సిడిపిఓ హేమసత్య పేర్కొన్నారు. సోమవారం ప్రాజెక్టు పరిధిలోని దమ్మపేట 1 అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ మాసోత్సవాలలో భాగంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాబ్యాస కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పోషణమాసం కార్యక్రమాల్లో భాగంగా ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పోషక పదార్థాలపై అవగాహన కార్యక్రమాలు జరిపినట్లు తెలిపారు. గర్భిణీలు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉండే వాటిని తీసుకోవాలని సూచించారు. అదే విధంగా బిడ్డ పుట్టగానే ముర్రిపాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ బి సాలమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు, పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎం చావా శ్రీనివాసరావు సస్పెన్షన్



వైరా, సెప్టెంబర్30,ప్రభాతవార్త: వైరా మండల పరిధిలోని పాలడుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించడంతో పాటు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాఠశాల హెచ్‌ఎం చావా శ్రీనివాసరావుపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు వరంగల్ రీజనల్ జాయింట్ డైరెక్టర్‌కి సత్యనారాయణరెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థినిలు పట్ల ప్రధానోపాధ్యాయుడు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడని శనివారం తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో అక్కడికి వెళ్లిన ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులను తల్లిదండ్రులు గదిలో వేసి నిర్బంధం చేసి తాళం వేశారు. అనంతరం సిఐ సాగర్ హుటాహుటిన పాఠశాలకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని శాంతింపజేసి తాళం తీయించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ పాఠశాలలో విచారణ చేపట్టారు. అదే రోజు ముగ్గురు విద్యార్థినుల తల్లిదండ్రులు హెచ్‌ఎం పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ చావా శ్రీనివాసరావుపై ఫోక్సో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేశారు. డిఈవో నివేదికతో పాటు ఫోక్సో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఎఫ్ఐఆర్ ఆధారంగా శ్రీనివాసరావును సస్పెండ్ చేశారు. క్రమశిక్షణ చర్యలో భాగంగా హెచ్‌ఎంపై సస్పెన్షన్ వేటు వేసినట్టు ఆర్‌జెడి ఉత్తర్వులు పేర్కొన్నారు. క్రమశిక్షణ చర్యలు ముగిసే వరకు శ్రీనివాసరావుపై సస్పెన్షన్ కాలంలో ఆర్‌జెడి అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని వదిలి వెళ్లకూడదని పేర్కొన్నారు.

# లడ్డు ప్రసాదం కల్తీ దోషులను శిక్షించాలి



వైరా, సెప్టెంబర్30,ప్రభాతవార్త: తిరుమల లడ్డు ప్రసాదం అపవిత్రం చేసిన దోషులను కఠినంగా శిక్షించాలంటూ వైరా హిందూ చైతన్యవేదిక ఆధ్వర్యంలో భక్తులు సోమవారం ప్రాయశ్చిత నిరసన పాదయాత్ర చేపట్టారు. వైరా కోదండ రామాలయం నుండి మధిర రోడ్డు సెంటర్ వరకు హిందూ బంధువులందరూ నిరసన ర్యాలీ చేపట్టారు. హిందూ చైతన్య వేదిక నిర్వాహకులు మాట్లాడుతూ హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం వైదొలగాలని పూజ్య పీఠాధిపతులు స్వామిజీలు ఆధ్యాత్మిక, సామాజిక వేత్తలతో ధార్మిక పరిషత్‌ను ఏర్పాటు చేసి దేవాలయాల వ్యవస్థను నిర్వహించాలని కోరారు. దేవాలయాల్లో అన్యమత ఉద్యోగస్తులను వెంటనే తొలగించాలని అన్యాక్రాంతమైన దేవాలయాల భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని దేవాలయ స్థిర చర ఆస్తులను పరిరక్షించాలని వారు కోరారు. దేవాలయ వాణిజ్య సముదాయాల్లో దుకాణాలను హిందువులకు ఇవ్వాలని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల్లో పూజ ప్రసాదాల తయారీకి వినియోగిస్తున్న వస్తువులపై అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించాలని హిందూ చైతన్య వేదిక కోరింది. తిరరుమలతో పాటు వివిధ దేవాలయాలు తిష్ట వేసిన అన్యమతస్థులను ప్రభుత్వాలు జోక్యం చేసుకొని తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన భక్తిభావంతో ఉన్న వారినే ఉద్యోగులుగా కొనసాగించాలని కోరారు. ఇరు ప్రభుత్వాలు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వైరా హిందూ చైతన్య వేదిక సభ్యులు గ్రంధి లక్ష్మీనర్సయ్య, పైడిపల్లి జగన్మోహన్‌రావు, మిట్టపల్లి రాఘవరావు, కొండపల్లి రాజారావు, సంపసాల వరదరాజు, దావులూరి దినేష్, చెరుకూరి శ్రీనివాసరావు, మోరిశెట్టి జనార్థన్, అనుమోలు భాస్కర్‌రావు, మిట్టపల్లి వెంకటరమణ, మిట్టపల్లి కిరణ్, లోకా వేణు, తాటికొండ రాము, మిట్టపల్లి రాజ్యలక్ష్మి, గజ్జలమణి , నూకల అన్నపూర్ణ, రంగా వాసవి, పైడిపల్లి శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## సత్యవతి దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే



సత్తుపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త: సత్తుపల్లి, మండలం బేతుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు అత్తగారు తాళ్లూరి సత్యవతి (చిట్టెమ్మ) ఇటీవల మృతి చెందడం జరిగింది. మండల పరిధిలోని ఆమె స్వగ్రామామైన తుంబూరులో సోమవారం దశ దిన కర్మను నిర్వహించగా, ఆ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు హాజరై ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, పసుమర్తి చంద్రావు, పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.

## ఉచితంగా కంటి అపరేషన్లు చేయడం అభినందనీయం

నిడమనూరు, సెప్టెంబరు 30, ప్రభాతవార్తః నిడమనూరు మండలం బొక 1్కమంతలపహాడ్ గ్రామంలో ఉచితంగా కంటి అపరేషన్లను నిర్వహించిన నరేందర్‌రెడ్డిని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అభినందించారు. సోమవారం మండలంలోని బొక్కమంతలపహాడ్ గ్రామంలో కంటి అపరేషన్లు చేయించుకున్న వారిని అయన పరామర్శించారు. అనంతరం అయన అపరేషన్ విధానంపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా నరేందర్‌రెడ్డిని వాలంటీర్లు అభినందించారు. కంటి అపరేషన్లు చేయించుకున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని అయన డాక్టర్లకు సూచించారు. కంటి చూపు లేని వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

## విశ్రాంత ఉపాధ్యాయునికి సన్మానం



కారేపల్లి, సెప్టెంబర్ 30,, ప్రభాతవార్త : కారేపల్లి మండలం గిద్దవారిగూడెం పాఠశాలలో ప్రదానోపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందిన పుచ్చకాయల వెంకటేశ్వరరావు, ఉమారాణి దంపతులను సోమవారం మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలోశాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా మండల విద్యాశాఖాధికారి జయరాజు, సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్‌లు మాట్లాడుతూ.... ఎంపీపీఎస్ గిద్దవారిగూడెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పుచ్చకాయల వెంకటేశ్వర్లు 2018వ సంవత్సరం నుండి ఇప్పటివరకుద సుమారు 6సంవత్సరాల పాటు విద్యార్థులకు చేసిన సేవలు అమూల్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి జె రమేష్, గ్రామస్దులు జరపల బాస్కర్, కేళోత్ మురళి, రవి, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బద్యా నాయక్‌కు కాంగ్రెస్ నాయకులు నివాళి

కారేపల్లి,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : మండల పరిధిలోని భాగ్యనగర్‌తండా గ్రామానికిచెందిన గుగులోత్ బద్యానాయ్ (75) అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం మండల కాంగ్రెస్ నాయకులు బద్యానాయక్ పార్ధివ దేహానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో సొసైటి డైరెక్టర్ బానోత్ హీరాలాల్, బానోత్ రాందాస్ నాయక్, మాజీ ఎంపీటీసీ బానోత్ రామచందర్, గాంధీ, బానోత్ లీలావతి, సుమా, కైక తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



వైరా, సెప్టెంబర్30,ప్రభాతవార్త: తెలంగాణ నీటిపారుదల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తంరెడ్డి ఆదివారం కన్నుమూశారు. సోమవారం హైదరాబాద్ నందు వారి నివాసంలో పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితో పాటు సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ తదితర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులచే ఎగ్జిబిషన్ స్టాల్



కారేపలి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త : జిల్లా స్థాయి యువజనోత్సవాలు జిల్లా కేంద్రంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సోమవారం అంగరంగ వైభవంగా సోమవాకం నిర్వహించారు. ఈ యువజనోత్సవాల్లో ^ఉభాగంగా జిల్లా స్థాయిలో విద్యార్థులు డ్యాన్స్, ఎస్సె రైటింగ్, సాంగ్స్, సాంస్కృతిక కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ యువజనోత్సవాలల్లో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సైన్స్ ఎక్స్పో పేరిట ఎగ్జిబిషన్ స్టాల్‌ని ప్రిన్సిపాల్ విజయకుమారి ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్ స్టాల్‌ని నిర్వహించడంలో మెకానికల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ విద్యార్థులను ప్రోత్సహించిన దుర్గాప్రసాద్, ల్యాబ్ అసిస్టెంట్ రాంబాబులు పాల్గొనగా సైన్‌స ఎక్స్పో పేరిట ఎగ్జిబిషన్ స్టాల్‌ని నిర్వహించిన మొట్టమొదటి కళాశాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అని తెలిపారు.

ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపల్ విజయకుమారి మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. యువ కళాకారులకు ఇది ఒక మంచి వేదిక అని దీని ద్వారాత అంతర్గతంగా ఉన్నకలలను బాహ్య ప్రపంచానికి తెలియజేయడమే ఈ పోటీల లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు కళల్లోనూ రాణించి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఐఈవో రవిబాబు, డీవైఎస్ఓ సునీల్‌కుమార్, డీఈవో, ఆయా కళాశాలల ఉపాద్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ప్రతిపాదనను విరమించుకోవాలి




**కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన పథకాన్ని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు అప్పగించే ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు ఏఐటియూసి ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీల ద్వారా నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని ఈ పద్ధతినే కొనసాగించాలని, హరే రామ హరే కృష్ణకు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలని కోరుతూ ఆర్డీఓ రాజేంద్రకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ నాయకులు దామాల దయాకర్‌రావు, పిల్లి భాస్కర్, యోబు, కార్మికులు సత్యవతి, విజయలక్ష్మి, రమాదేవి, మహాదేవ శ్రీలక్ష్మి, జయమ్మ, రహీమున్నీసా బేగం, సీత, నరసమ్మ, కనకమ్మ, సాయమ్మ, లక్ష్మి తదితరులు రాష్ట్రీయ రహదారిపై ప్రదర్శనగా వెళ్ళి ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు, తల్లాడ, సత్తుపల్లి మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిపదంలో సత్తుపల్లి సొసైటీ

## నూటికి నూరుశాతం వసూళ్లైన రుణాలు

### సొసైటీకి మూడవసారి దక్కిన అవార్డు

### సొసైటీ అధ్యక్షుడు కృష్ణయ్యను సన్మానించిన సిబ్బంది



**సత్తుపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**

సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) రైతుల నుండి రుణాలు వసూల్లు చేయడంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను నూటికి నూరుశాతం వసల్లూ చేసిన సందర్భంగా సొసైటీకి అవార్డు లభించింది. ఈనెల 28న ఖమ్మంలో జరిగిన మహా జన సభలో సత్తపల్లి సొసైటీ రైతుల నుండి రుణాలు వసూల్లు చేయడంలోనే కాకుండా అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నటువంటి సొసైటీ అధ్యక్షుడు చల్లగుండ్ల కృష్ణయ్యను ఈ మహాజన సభలో జిల్లా అధికారుల నుండి అవార్డు అందుకున్నారు. గతంలో ఈ సొసైటీ రైతులు తీసుకున్న రుణాలను తిరిగి వసూల్లు చేయడంతోపాటు వివిధ వివిధ రంగాల్లో కూడా సొసైటీని అభివృద్ధిచేయడంలో గతంలో రెండు సార్లు అవార్డులు వచ్చాయి. దీంతో ఈ సొసైటీకి అవార్డులు రావడం మూడవ సారి. ఈ సొసైటీలో మొత్తం 760 మంది రైతులు ఉండగా, మొత్తం రూ. 5 . 20 కోట్లు వ్యాపారం నడిచిందని చైర్మన్ చల్లగుండ్ల కృష్ణయ్య అన్నారు. 760 మంది రైతుల్లో ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ 300 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వచ్చిందని ఆయన అన్నారు. మిగతా 460 మందికి మాత్రం ఇంకా రుణమాఫీలు రావాల్సి ఉందని ఆయన అన్నారు. తాను సొసైటీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు కేవలం రూ. 40లక్షలు మాత్రమే ఔట్ స్టాండింగ్ ఉందని, అది క్రమేపి రూ. 5. 20 కోట్లకు ( పస్తుతం పెంచడం జరిగిందని సొసైటీకి సహకరిస్తున్న రైతులకు, సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగులకు బిస్కెట్లు,బ్రెడ్‌లు పంపిణీ

**సత్తుపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



సత్తుపల్లి పట్టణంలోని సిద్దారం రోడ్డులోగల స్వర్ణిక దివ్యాంగుల సేవా ఆశ్రమంలో పట్టణానికి చెందిన దోసపాటి సాయి, శ్రావ్య దంపతుల కుమార్తె నైనిక పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగులకు బిస్కెట్లు, బ్రెడ్‌లు సోమవారం పంపిణీ చేశారు. పేదల నేస్తం సేవాసంఘం వ్యవస్థాపకులు పాలడుగు దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల మధ్య నైనిక పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి వారి మధ్య జరపుకోవడం సమాజానికి మానవత్వ విలువలను సందేహం ఇస్తుందని ఈ సందర్భంగా చిన్నారి కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రావ్య, జోత్స్న, ఆశ్రమ నిర్వాహకులు రవి కుమార్, సభ్యులు అంజి, బాజీ బాబా, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేసిన పారుపల్లి ప్రసూన


## - జిల్లా పీఆర్‌టియూ అధ్యక్షులు వైవి



**తల్లాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

తల్లాడ ప్రధానోపాధ్యాయురాలిగా పదవీ విరమణ పొందిన పారుపల్లి శేష ప్రసూన ఎక్కడ పనిచేసిన అంకితభావంతో పనిచేశారని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షులు యనమద్ది వెంకటేశ్వర్లు (వైవి) కొనియాడారు. సోమవారం పదవీ విరమణ పొందిన హెచ్‌ఎం పారుపల్లి ప్రసూన, ఆమె భర్త రిటైర్డ్ ఎంఈఓ ఏలమూడి రవీందర్‌ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వైవి మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన రవీందర్, పదవీ విరమణ పొందుతున్న ప్రసూన ఏనాడూ వివాదాలకు తావు లేకుండా పాఠశాలలో పిల్లలకు బోధనపైనే ఆసక్తి చూపేవారని, నేటి ఉపాధ్యాయులు వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. వారి శేష జీవితంలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సన్మాన గ్రహీత పారుపల్లి ప్రసూన మాట్లాడుతూ తాను తల్లాడలో పనిచేసిన కాలంలో ఎంతో సంతృప్తినిచ్చిందని, ఇక్కడి సిబ్బంది, గ్రామస్థులు, పాఠశాల విద్యార్థులు కూడా ఎంతగానో సహకరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విజయ కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్, పిఆర్‌టియూ నాయకులు కట్టా శేఖర్, సతీష్, కాబోయే హెచ్‌ఎం నాగేశ్వరరావు, దగ్గుల కమలాకర్‌రెడ్డి, డి. సత్యనారాయణ, మాదినేని నరసింహారావు, ఉంగరాల వెంకటేశ్వర్లు, డాక్టర్ కావ్య, అద్దంకి గోపాలకృష్ణ, షేక్ రఫిక్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## భట్టిని కలిసిన ప్రవాస భారతీయులు



**తల్లాడ, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

అమెరికా పర్యటనలో ఉన్న డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్కను సోమవారం ప్రవాస భారతీయులు ప్రసూన, కృష్ణారెడ్డిలు కలిసి సన్మానించారు. మండల పరిధిలోని కుర్నవల్లికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయిలూరి వెంకట కోటారెడ్డి కుమార్తె, అల్లుడు అయిన ప్రసూన, కృష్ణారెడ్డిలు భట్టిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిలూరి వెంకట కోటారెడ్డి కూడా ఉన్నారు.

## దసరాకు ముందు సామాన్యులకు బిగ్‌షాక్..



**కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

సామాన్యులకు మరోసారి బిగ్‌షాక్ తగిలింది. దసరా పండుగకు ముందు నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా ఆకాశన్నంటాయి. నూనె ధరలు లీటర్‌పై రూ. 20 నుండి 45 వరకు, వెల్లుల్లి కిలో రూ. 300 నుంచి 360, అల్లం కిలో రూ. 100 నుంచి రూ. 150, ఎండు మిర్చి రూ. 200 నుంచి రూ. 240కు, పెసరపప్పు రూ. 150, మినపప్పు రూ. 135, కందిపప్పు రూ. 150 నుంచి రూ. 175కు పెరిగాయి. ఉల్లి ధరలు కేజి రూ. 60కి తగ్గడం లేదు. నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మట్టా



**కల్లూరు, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త**

మండల పరిధిలోని రఘునాథబంజర్ గ్రామానికి చెందిన చీపు సత్యంబాబు-శ్రీలత ల కుమారుడు కళ్యాణ్, కుమార్తె జాస్మిని ల పంచెల, ఓణీల వేడుక కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, కల్లూరు కేస్ డెవలప్‌మెంట్ చైర్మన్ కస్తాల నరేంద్రలు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం ఎమ్మెల్యేకు

## రూ.70 వేల నగదు అందజేత

**సత్తుపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:**



ఖమ్మంలో ఇటీవల తుఫాను ప్రభావం వల్ల సంభవించిన వరదల మూలంగా దెబ్బతిన్న బాధితులకు "మన ఖమ్మం మనం" అంటూ మానవతా దృక్పధంతో పట్టణంలోని కాకతీయ డిగ్రీ అ ండ్ పీజి కళాశాల,గాయత్రి జూనియర్ కళాశాల, తేజా ఒకేషనల్ అండ్ పారామెడికల్ కళాశాలల యాజమాన్యాలు ముందుకు వచ్చి తమ వంతు సహాయంగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌లకు రూ. 70 వేల నగదు, 4 క్వింటాల బియ్యంను సోమవారం అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ పిలుపు మేరకు మన ఖమ్మం, మనం అంటూ వరద బాధితులకు సహాయార్థంగా తాము సైతం అంటూ కళాశాలల యాజమాన్యాలు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు ముందుకు వచ్చి డబ్బులు మరియు బియ్యాన్ని సేకరించి విరాళం అందించినందుకు వారందరికీ ఎమ్మెల్యే డా. రాఘమయి దయాంనద్ దంపతులు పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కాకతీయ ప్రిన్సిపల్ కూసంపూడి మధుసు ధన్‌రావు, గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ్ రెడ్డి, వీరారెడ్డి, మరియు కమల్‌పాషా,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీపీపీఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక



కామేపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :

కామేపల్లి మండల టీపీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక జరిగిందని జిల్లా కార్యదర్శి ఎన్నికల పరిశీలకులు వి శ్యాంసుందర్‌సోమవారం తెలిపారు. ఎన్నికల అధికారిగా వెంగళరావు వ్యవహరించారని, రాష్ట్ర కౌన్సిలర్ పద్మ హాజరైయ్యారని తెలిపారు. మండల అధ్యక్షుడుగా బి నాగు, ప్రధాన కార్యదర్శిగా డి దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసంబద్ధ రేషనలైజేషన్ జీవో 25ను రద్దు చేయాలని డీఏలు విడుదల చేయాలని, ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కమిటీ ఎన్నికైన వారి పేర్లను తెలిపారు. గౌరవ సలహాదారుడిగా జడ్పీఎస్ఎస్ కామేపల్లి హెచ్ఎం శైలజ, ఉపాధ్యక్షులుగా డి వెంకటేష్, పి పుష్ప, ఆర్ శ్రీనివాస్, కార్యదర్శులుగా విజయ్‌కుమార్, బి శ్రీను, వి వెంకటేష్, బి నలభాస్కర్, వి కమల్, జిల్లా కౌన్సిలర్లుగా జి వెంకటేశ్వర్లు, బి మోహన్‌రావు, ఎం రత్న, కిరణ్, ఐటీడీఏ ప్రతినిధిగా బి చందాను ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు.

## మొక్కల రాజశేఖర్‌కు ప్రధాని మోదీ కితాబు

### - సన్మానించిన సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణరావు



కొత్తగూడెం, సెప్టెంబర్ 30 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్‌షాప్‌లో ఫిట్టర్‌గా పనిచేస్తూ 2020 జూలై నుంచి ఇప్పటి వరకు రోజుకొక మొక్క నాటుతూ ఇప్పటి వరకు 1500 పైగా మొక్కలను నాటిన మొక్కల రాజశేఖర్ పేరు తెచ్చుకున్న కొట్టురునుర్వి రాజశేఖర్‌ని మన దేశ గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోదీ కితాబిచ్చారు. ప్రతీ ఆదివారం నిర్వహించే మన్‌కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 29వ తేదీ ఆదివారం జరిగిన 114వ మన్‌కీ బాత్ కార్యక్రమంలో మొక్కలు నాటడంలో రాజశేఖర్ కృషిని అభినందించారు. ఈ సందర్భంగా సోమవారం హెడ్డాఫీస్‌లో డైరెక్టర్ (ఈఅండ్ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణరావు ప్రత్యేకంగా అభినందించారు. మోదీ చెప్పినట్లు అమ్మ పేరుతో ఒక మొక్క కార్యక్రమంలో అందరూ పాల్గొనేలా ఉత్తేజపర్చి మొక్కలను నాటేలా చేసి పర్యావరణ పరిరక్షణలో తోటి ఉద్యోగులతో పాటు అందరినీ స్వచ్ఛందంగా బాగస్వాములు అయ్యేలా చూడాలని తెలిపారు. అనంతరం రాజశేఖర్‌ని శాలువ, మొక్క, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు., ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల జీఎంలు పాల్గొన్నారు.,

## ఆటో యూనియన్ అధ్యక్షుడుగా ఎండి పాషా ఎన్నిక

నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



నేలకొండపల్లి టూ కూసుమంచి ఆటో యూనియన్ అధ్యక్షుడుగా గట్టుసింగారం గ్రామంకు చెందిన ఎండి పాషా ఎన్నికైనారు. సోమవారం నేలకొండపల్లి నందు జరిగిన నేలకొండపల్లి టూ కూసుమంచి ఆటో యూనియన్ సంఘం ఎన్నికలలో ప్రత్యర్థి అభ్యర్థి వడ్లమూడి మైసయ్య పై ఆరు ఓట్ల తేడాతో ఎండి పాషా విజయం సాధించారు. ఈ ఎన్నికల నిర్వాహకులుగా ఎస్‌.కే.రఫీ, వడ్లమూడి నాగేశ్వరరావు, ఆటో యూనియన్ మాజీ అధ్యక్షుడు బల్లి వెంకన్న, పులిపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## భూమికి పచ్చాని రంగేసినట్లు...పచ్చని తివాచీ పర్చినట్లు



నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

చూడటానికి రెండు కళ్ళు సరిపోవడం లేదు కదూ..ఇంతటి పచ్చదనం చూసి కోనసీమ అనుకునేరు...కాదు..ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం-రాయగూడెం గ్రామాల మధ్యన గల వాగు ప్రక్కన రైతులు సాగు చేస్తున్న వరి పొలాలు. భూమికి పచ్చాని రంగేసినట్లుగా..నేల మీద పచ్చని తివాచీ పరిచినట్లుగా అత్యంత మనోహరంగా కనిపించింది. కనుచూపు మేరలో పచ్చదనం పరుచుకుని వరి పొలాలు చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. సోమవారం రాయగూడెం గ్రామం వైపుకు స్థానిక 'ప్రభాతవార్త' వెళ్తుండగా ఈ దృశ్యం కంట బడటంతో సెల్‌ఫోన్ కెమెరాలో బంధించారు.

## ఏపీజీవీబీ నూతన భవనం ప్రారంభం

కామేపల్లి, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త :



కామేపల్లి ఏపీజీవీబీ నూతనంగా నిర్మించిన భవనాన్ని బ్యాంకు జనరల్‌న మేనేజర్ బీ దయాకర్ సోమవారం ప్రారంభించారు. గత కొంతకాలంగా పాత భవనాలలో కొనసాగడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ఇటీవల నూతనంగా నిర్మించిన విశాలమైన భవనంలోకి మార్చడం జరిగింఢ. బ్యాంక్ వినియోగదారులకు ఈ భవనం ఎంత అనువుగా ఉందని పేర్కొన్నారు. బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం రీజనల్ మేనేజర్ ఉదయ్, సీనియర్ మేనేజర్ సుధీర్‌కుమార్, స్థానిక బ్రాంచ్ మేనేజర్ మనోజ్, సిబ్బంది వెంకటేశ్వరరెడ్డి, తిరుమల, కోటి నాయుడుతో పాటు స్థానికులు గుగులోత్ రాందాస్, ఆంగోతుశ్రీనివాస్, రంగారావు, మాజీ సర్పంచ్ ఏ రాందాస్, అంతోటి అచ్చయ్య, పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## సుర్దేపల్లి వరద బాధితులకు దుప్పట్లు, బెడ్‌షీట్‌లు పంపిణీ



నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

సుర్దేపల్లి గ్రామంలో వరదల వలన తీవ్ర ఇబ్బందులు పడి నష్టపోయిన ప్రజల ఉదంతంను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ద్వారా తెలుసుకున్న ఆసంస్థ ఉద్యోగులతో పాటు ఖమ్మం సిబ్బంది తమ వంతు సహాయంగా దుప్పట్లు, బెడ్‌షీట్లను అందచేసారు. సదరు దుప్పట్లు, బెడ్‌షీట్లను సోమవారం సుర్దేపల్లి గ్రామ వరద బాధితులకు నేలకొండపల్లి మండల కాంగ్రేస్ నాయకులతో కల్సి గిడ్డంగుల సంస్థ ఉద్యోగులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ ఖమ్మం మేనేజర్ సుందర్‌లాల్, కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ, మండల కాంగ్రేస్ పార్టీ నాయకులు దోసపాటి చంద్రశేఖర్, బోయిన వేణు, గరిడేపల్లి రామారావు, గురవయ్య, యడవల్లి నాగరాజు, వీరబాబు, రవీందర్, తోళ్ళ ఉపేందర్ పాల్గొన్నారు.

## సుధాకర్‌ను సన్మానించిన రజక సంఘం నేతలు



నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:

మండల బిజేపి అధ్యక్షుడుగా ఎన్నికైన పాగర్తి సుధాకర్‌ను సోమవారం కొత్తకొత్తూరు గ్రామం నందు స్థానిక మండల రజక సంఘం ఆధ్వర్యంలో సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల రజక సంఘం కన్వీనర్ పసుపులేటి శివ, పగిళ్ళ శ్రీను, కొండూరి శివ, పసుపులేటి శ్రీను పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ టవర్ నిర్మాణాను నిలిపివేయాలని జిల్లా కలక్టర్‌కు వినతి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:



బైరవునిపల్లి గ్రామం నందు నివాస గృహాల మధ్యన సెల్‌ఫోన్ టవర్‌ను నిర్మాణం చేయడాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ బైరవుని పల్లి గ్రామస్తులు దాదాపు 150 సంతకాలతో కూడిన వినతిపత్రంను సోమవారం ఖమ్మం కలక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలక్టర్‌కు అందచేసారు. నివాస గృహాల మధ్యన సెల్‌ఫోన్ టవర్‌ను ఏర్పాటు చేయడం వలన గర్భిణీస్త్రీలకు, చిన్నపిల్లలు వినికిడిశక్తిని కోల్పోతారని, ఇతర చర్మవ్యాధులు వస్తాయని, అంగవైకల్యం కలుగుతుందని వారు ఆంధోళలు వ్యక్తం చేసారు. ఈ దృష్ట్యా తమ గ్రామం నందు నివాస గృహాల మధ్యన సెల్‌ఫోన్ టవర్ నిర్మాణాన్ని తక్షణం నిలిపివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బైరవునిపల్లి గ్రామంకు చెందిన పెద్దపాక రామదాసు, పెద్దపాక వెంకటేశ్వర్లు, పెద్దపాక రామకృష్ణ, కుక్కల నర్సింహారావు, పెద్దపాక సత్యం, కుక్కల వెంకటేశ్వర్లు, పెద్దపాక మల్లేశ్వరరావు, పెద్దపాక మదారు, పెద్దపాక సుజేశ్వరరావు, మాతంగి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో సినీ నటుల సందడి

### - గ్యాంగ్‌స్టర్ ట్రైలర్ ఆవిష్కరణ
### - హీరో చంద్రశేఖర్ రాథోడ్‌ను సత్కరించిన ఎమ్మెల్యేలు

కొత్తగూడెం టౌన్, - ప్రభాతవార్త:

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో సినీ నటులు సందడి చేశారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఖమ్మం జిల్లా వాసి అయిన చంద్రశేఖర్ రాథోడ్ హీరోగా తన స్వీయ దర్శకత్వంలో రూపొందించిన సినిమా గ్యాంగ్‌స్టర్. అక్టోబర్ 25వ తేదీన థియేటర్లలో విడుదల కాబోతున్న సందర్భంగా హీరో



తొలిపరిచయం కానున్నారు. ఈ నేపధ్యంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌ను హీరో, సినిమా బృందం కలిశారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా ట్రైలర్ ఆవిష్కరించారు. ట్రైలర్ వీక్షించిన ఎమ్మెల్యేలు అద్భుతంగా ఉందని, సినిమా తప్పకుండా విజయవంతం అవుతుందని ఆకాంక్షించారు. హిట్టు ఫ్లాపులతో సంబంధం లేకుండా రానున్న రోజుల్లో మరిన్ని సినిమాల్లో నాటించి దర్శకత్వం ఏయాలని సూచించారు. గ్యాంగ్‌స్టర్ సినిమాను అద్భుతంగా దర్శకత్వం వహించిన హీరోను ఎమ్మెల్యేలు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నటులు పూనమ్ రాయ్, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, బాలకృష్ణ, గోపీ, నదీమ్‌లు పాల్గొన్నారు.

# విరమణ ఉద్యోగానికే, వ్యక్తికి కాదు

**-దావీదు సేవలు అభినందనీయం**

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**



**భద్రాచలం, ప్రభాతవార్త :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి అని, కానీ తాను చేస్తున్న ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, ప్రతి ఒక్క ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే రిటైర్మెంట్ అనేది తప్పదని ఉద్యోగం చేసినన్ని రోజులు తన విధులు సక్రమంగా నిర్వహించి ప్రజల చేత, అధికారుల మన్ననలు పొందినప్పుడే తాను చేసిన ఉద్యోగానికి సార్థకత లభిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సెప్టెంబర్ 30న ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న జీసీసీ డీఎం దావీద్ సన్మానోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ .. ప్రభుత్వం సర్వీసు అంటే 34 సంవత్సరాలు చేయడం పరిపాటేనని, కానీ 39 సర్వీసు చాలా సుదీర్ఘమైన సర్వీసు అని, జీసీసీ అంటే గిరిజనులకు ఉపాధి కల్పించే సంస్థ అని, ఆ సంస్థలో ఈ సంవత్సరాల సర్వీసు చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. దావీదు హయాంలోని జీసీసీలో నెలకొన్న సమస్యలు చాలా వరకు పరిష్కారం అయ్యాయని, సిబ్బంది ట్రాన్స్ ఫర్లు, సంవత్సరం టెండర్లు, పెట్రోల్ బంపుల విషయంలో చాలా ఓపికగా, చాకచక్యంగా విధులు నిర్వహించడం వలన సాధ్యమైందని కొనియాడారు. తన సర్వీసు కాలం ముగియడంతో అభినందనలు తెలుపుతున్నట్లు తెలియజేశారు. తన శేష జీవితాన్ని తన కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని, అలాగే తాను చేసిన కార్యాలయాలలో సిబ్బందికి వారి విధుల పట్ల ఏమైనా సమస్యలు వస్తే తన సహాయ, సహకారాలు అందించాలని అన్నారు. అనంతరం దావీదు మాట్లాడుతూ .. నా సర్వీసులో సహకరించిన అధికారులకు నా తోటి సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని, ఉద్యోగ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే తప్పకుండా నా యొక్క సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న డీఎం జీసీసీ దావీద్‌కు ఐటిడిఏ పీవో, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఆర్సీవో నాగార్జునరావు, ఏపీవో పవర్ మునీర్‌పాషా, ఎఫ్‌డీసీ ఉదయ్‌కుమార్, ఏసీఎంవో రమణయ్య, మేనేజర్ ఆదినారాయణ, జీసీసీ మేనేజర్లు లక్ష్మీజీ, జయరాజ్, పాపారావు, నరసింహారావు, అకౌంటెంట్లు భూషయ్య, డీప్‌లాల్, ఐటిడిఏలోని వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛతాహీ సేవా ముగ్గుల పోటీలు విజయవంతం

**- బహుమతులు అందజేసిన కలెక్టర్**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 30 – ప్రభాతవార్త:**



స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ్, స్వచ్ఛతాహీ సేవా 2024 కార్యక్రమాల్లో బాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ డీఆర్‌డీవో ఆధ్వర్యంలో మహిళలకు స్వచ్ఛతాహీ సేవపై ముగ్గుల పోటీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారు 200 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొనడం జరిగింది. స్వయం సహాయక సంఘ మహిళలు, మెప్మా మహిళలు, ఐసీడీఎస్ మహిళలు, ఐడీవోసీలో ఉన్న మహిళా ఉద్యోగులందరూ పెద్ద ఎత్తున ఈ ముగ్గుల పోటీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పోటీ అనేది స్వచ్ఛతే సేవ, స్వచ్ఛదనం పచ్చదనం, అమ్మ పేరు మీద మొక్క, తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం, ఎరువు తయారీ విధానం, ప్లాస్టిక్ నిర్మూలన, మరుగుదొడ్డి వాడకంపై అవగాహన, ఇంకుడు గుంతల నిర్మాణం, ఉపయోగాలు మీద ముగ్గులు వేయడం జరిగింది. ఈ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ ఆసక్తిగా తిలకించారు. న్యాయ నిర్ణేతలు ప్రకటించిన విజేతలకు బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

**వివిధ అంశాలలో పోటీల నిర్వహణ**

**స్థానిక శ్రీభక్తరామదాసు కళాక్షేత్రంలో జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక,సైన్స్‌మేళా నిర్వహణ**

**జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి సునీల్‌రెడ్డి**

**ఖమ్మం, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో స్థానిక శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు, యువజన అవార్డు గ్రహీతలు పాల్గొని మాట్లాడారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకున్నారు. అనంతరం సైన్స్ మేళా, జానపద నృత్యం, జానపద గేయాలు, లైఫ్ స్కిల్ కాంపొనెంట్, యువకృతి తదితర అంశాలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడల సంస్థ మేనేజర్ ఉదయ్‌కుమార్, యువజన సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమాశంకర్, యువజనసంఘాల నాయకులు జక్కుల వెంకట రమణ, భవిష్య మెడికల్ అకాడమీ రాంరెడ్డి, అధికారులు యువత పాల్గొన్నారు.

## వరదల సమయంలో ప్రాణాలను కాపాడుకోవడంపై అవగాహన



**-అవగాహన కల్పించిన ఎన్‌డీఆర్‌ఎఫ్ కమాండర్ ముఖేష్‌కుమార్**

**భద్రాచలం, ప్రభాతవార్త :** గోదావరి వరదల సమయంలో ముంపునకు గురయ్యే మండలాల్లోని మత్స్యకారులు గోదావరిలో చేపల వేటకు వెళ్ళినప్పుడు అకస్మాత్తుగా వరదలు పెరిగినప్పుడు తనను తాను కాపాడుకోవడమే కాక తోటి వారిని రక్షించడానికి తీసుకోవాల్సిన ప్రత్యేక జాగ్రత్తలపై డెమో ద్వారా ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగిందని ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందం కమాండర్ ముఖేష్‌కుమార్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జాతీయ విపత్తుల స్పందన దళం సారథ్యంలో గోదావరి వరదల సమయంలో భద్రాచలం, దుమ్ముగూడెం, బూర్గంపహాడ్ మండలాలలోని మత్స్యకారులు, రెవెన్యూ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. గోదావరి వరదలకు ముంపునకు గురయ్యే మండలాలు, గ్రామాలలో వరదలు ఎక్కువైనప్పుడు మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళినప్పుడు అనుకోకుండా గోదావరి వరదలకు కొట్టుకుపోయేటప్పుడు అధైర్యపడకుండా లైఫ్ జాకెట్లు సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలి రావచ్చని ఆయన అన్నారు. అలాగే గ్రామాలలో వాగులు, వంకలు పొంగుతూ ఉంటాయని, వాగు దాటేటప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలు ఎవరైనా తప్పనిసరిగా లైఫ్ జాకెట్లు ధరించి వాగులు దాటాలని అన్నారు. గోదావరి వరదల సమయంలో తీసుకోవాల్సిన రక్షణ చర్యలపై మత్స్యకారులు డెమో ద్వారా నేర్చుకున్న అంశాలను తప్పనిసరిగా గ్రామాలలోని ప్రజలకు, సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన అన్నారు. గ్రామాలలోని మనుషులు కానీ, పశువులు కానీ నీటిలో కొట్టుకుపోతూ ఉంటూ ప్రాణనష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత తీక్షణ తీసుకున్న మత్స్యకారులపై ఉందని, మీ గ్రామంలోని ప్రజలకు తప్పనిసరిగా వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేస్తూ ఉండాలని ఆయన అన్నారు.

అనంతరం మత్స్యకారులను గోదావరి కరకట్ట ప్రాంతంలో వరదలలో కొట్టుకుపోయిన మనుషులను ఏ విధంగా కాపాడాలో డెమో ద్వారా వివరించి ప్రాక్టికల్ చేయించారు కార్యక్రమంలో ఎన్‌డీఆర్‌ఎఫ్ టెన్త్ బెటాలియన్, డీఎఫ్‌వోలు ఇమజ్, కోటేశ్వరరావు, మంగరాజు, నరేందర్, రెవెన్యూ సిబ్బంది, 50 మంది మత్స్యకారులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలి

**- గ్రీవెన్స్‌డేలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 30 – ప్రభాతవార్త:**



బాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఆదేశించారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. స్వయంగా ఎస్పీ పాల్గొని వచ్చిన బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణమే విచారణ చేపట్టాలని ఆదేశించారు. మొత్తం 15 మంది బాధితులు ఎస్పీని స్వయంగా కలిసి తమ సమస్యలను తెలుపుకున్నారు. ఇందులో నలుగురు బాధితులు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో మ ఫిర్యాదుల మేరకు నమోదైన కేసుల్లో జాప్యం జరగకుండా విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరుతూ కేసుల వివరాలను ఎస్పీకి తెలియజేశారు. ముగ్గురు బాధితులు భూమికి సంబంధించిన విషయంలో, ఇద్దరు బాధితులు తమ ఇండ్లలో చోరీ జరిగిందని, రో నలుగురు బాధితులు కుటుంబ కలహాల గురించి, మిగిలిన ఇద్దరు ఫిర్యాదులు తమ అసోసియేషన్స్ విషయమై అందించారు.